




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 212 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 8 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 212 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 8 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ముఖ్యంగా ఈ మూడు తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు

- వైద్యం, ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ తప్పనిసరి అని వెల్లడి
- ప్రజలు ప్రతి రోజు అరగంట వ్యాయామం చేయాలని సూచన
- వీలైతే ప్రాణాయామం కూడా చేయాలని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**వైద్యం, ఆరోగ్యం, ఆహారం అంశంపై సీఎం చంద్రబాబు నేడు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక వ్యాధులు మన ఆహారపు అలవాట్ల కారణంగానే వస్తుంటాయని వెల్లడించారు. చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అదెలాగో కూడా చంద్రబాబు వివరించారు. "నలుగురు సభ్యులు ఉన్న కుటుంబంలో ఉప్పు నెలకు 600 గ్రాముల మాత్రమే వాడాలి. వంట నూనె కూడా నెలకు 2 లీటర్లు మాత్రమే వాడాలి. చక్కెర కూడా నెలకు 3 కిలోలు వాడితే సరిపోతుంది. సమతుల్యమైన డైట్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా... ఉప్పు, వంట నూనె, చక్కెర తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు. ప్రతి రోజు అరగంట పాటు వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నా. వీలైతే ప్రాణాయామం చేయాలని పిలుపునిస్తున్నా.

వివరాలు 2లో..




# వసూల్ రాజాలు

## ఈ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ప్రయివేట్ వ్యక్తులదే దందా

ఏపిసోడ్ -1

పెన్ పవర్ ప్రత్యేకం EXCLUSIVE

- " అష్టదిగ్గందుల" చేతుల్లో మగ్గిపోతున్న జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్
- పాత రికార్డులు భద్రపరిచే గదిలోకి ప్రయివేటు వ్యక్తులు
- అత్యంత భద్రంగా ఉండాల్సిన ప్రజా ఆస్తుల వివరాలు ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో...
- ప్రభుత్వ అధికారులకు ఇచ్చే పాస్‌వర్డ్ సైతం... క్రాక్ చేసిన " అష్టదిగ్గందులు"

**బ్యూరోరిపోర్ట్ పెన్‌పవర్ జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 07:** జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ప్రైవేటు వ్యక్తుల దోపిడీ రోజు రోజుకి పెరుగుతూనే ఉంది. ఈ ఆఫీసులో గతంలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగి, మరో ఏడుగురుతో కలిసి ఒక గ్రూపు ఏర్పాటు చేసుకుంది...ఇదే శాఖలో పనిచెస్తున్న జిల్లాకు చెందిన ఓ ప్రధాన అధికారికి బంధువు కావడం తో అమె దూకుడుకు అడ్డు అదుపు లెకుండా పాతుంది. దీంతో ఎనిమిది మంది మూకుమ్మడిగా ఏ నిర్ణయం తీసుకుంటే అదే అక్కడ అమలౌతుంది... కాదు కూడదని ఏవరైనా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వెళితే... ఇక వారి సంగతి అంతే...? ఏన్నో కొర్రిలు పడి చివరకు " అష్టపదులకు " ద్వారా వారు అడిగినంత ఇచ్చి పని కానిచ్చుకోవాల్సిందే..

ఇక అసలు విషయానికి వస్తే... ఇక్కడకు ఏ అధికారి వచ్చిన ముందుగా ఆ అధికారి బలం, బలహీనతలు తెలుసుకుంటారు... అందుకు తగ్గట్టు ఆ అధికారిని వారి ఆధ్వర్యంలోకి తెచ్చుకుంటారు... ఇంకేముంది రాజుగారు తలుచుకుంటే దెబ్బలకు కొదవేముంది... అన్న చంధంగా తమ ఇష్టారీతిన "అష్టపధులు" తమ ఆస్తులను పెంచుకుంటూ పోతున్నారు. ఒక రిటైర్డ్ ఎంప్లయితో కూడి సుమారు ఎనిమిది మందికి రోజుకి 4,000/- రూపాయల జీతం ఎక్కడి నుండి వస్తుంది అనేది ఒక ప్రశ్న గా మారింది. అయితే రాజ్యం మొత్తం ఈ ప్రైవేటు వ్యక్తుల చేతిలోనే ఉంది. ఎంతో భద్రం గా ఉండవలసిన ప్రజా ఆస్తులు విషయాలు వీరు చేతిలోనే ఉంటాయి. ఎన్నో సంవత్సరాలు గల పాత రికార్డులు భద్రపరిచే రికార్డు రూములోనికి ప్రభుత్వ అధికారులకు తప్ప ఎవరికి అనుమతి లేదు, కాని ఆ రికార్డు రూముల్లో వీరు రోజూ కనిపిస్తూనే ఉంటారు, ఆ రికార్డు ను వారి వ్యక్తిగత ఫోన్ లలో ఫోటోలు తీసి వాటిని బయటకు అధిక సొమ్ములకు అమ్ముకుంటూ ధనర్జనే ద్యేయంగా సాగిపోతున్నారు.. ఒకటేమిటి... మీకేం కావాలిస్తే అది మీ స్మార్ట్ ఫోన్ కి వచ్చేస్తుంది.. ఈసీ, సర్టీఫైడ్ కాపీ, సింగిల్ సెర్చ్, మార్కెట్ వాల్యూలు సర్టిఫికెట్ లు అన్ని క్షణల్లో వీరి ద్వారా ఎక్కువ రేట్లు వసూళ్లు చేసి ఆఫీసు సిబ్బంది ఇస్తున్నట్టు గా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ గోడు వెళ్ళబుచ్చుకుంటున్నారు. ఆఫీసు లో "అష్టపధుల"కు ప్రభుత్వ కంప్యూటర్లు ఇచ్చి వాటి ముందు కూర్చోబెట్టి పని చేయించడంతో ప్రజా ఆస్తులు విషయంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం ఎంతుందో క్లియర్ కట్‌గా కనిపిస్తూనే ఉంది. ఆఫీసులో సీ సీ కెమెరాలు ఉన్న పై అధికారులు వీరి పై ఎందుకు చర్యలు చేపట్టటం లేదు, ప్రైవేటు వ్యక్తులు రికార్డు రూము లో ఫోటో లు తీసి సమాచారం అమ్ముకుంటున్న ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం. ఇక్కడ ప్రతి దస్తావేజుకి ఒక రేటు నిర్ణయించి గుట్టుచప్పుడు కాకుండా ప్రయివేట్ వ్యక్తులు కథ మొత్తం నడుపుతున్నాట్లు సమాచారం! 0.1 నుండి 0.5% వరకు అధిక వసూళ్లు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రతి దస్తావేజు కి ప్రైవేటు వ్యక్తులకు 100/- నుండి 500/- ముట్టజెప్పనిదే ఇక్కడ దస్తావేజు రిజిస్ట్రారు కానీ వైనం నడుస్తుంది.

**ఏపిసోడ్-2 లో**
**అష్టపదుల పేర్లు వారి ఆస్తుల చిట్టాలు, లేఖర్ల భాగోతం, సబ్ రిజిస్ట్రార్ రెండిళ్ల వ్యవహారం..? పెన్‌పవర్ పాఠకులకోసం**

## తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు... హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది


- రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్య
- లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్
- చావును రాజకీయం చేసేందుకు వస్తున్నాడన్న పరిటాల సునీత



వివరాలు 2లో..

## అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం

- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ల కృషి వల్లేనని ఎంపీల వివరణ
- ఏపీ రాజధాని అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందంటున్న నేతలు
- కూటమి పాలనలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని వెల్లడి



వివరాలు 2లో..

## సుప్రీంకోర్టు తీర్పును నేను అంగీకరించను

- బెంగాల్ లో 25 వేల ఉపాధ్యాయ నియామకాలను రద్దు చేసిన సుప్రీం
- తనను జైల్లో పెట్టినా సుప్రీం తీర్పును అంగీకరించబోనన్న మమత
- కోర్టు ధిక్కరణ కింద తనను జైల్లో పెట్టొచ్చని వ్యాఖ్య

వివరాలు 2లో..



## ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే



- వివిధ దేశాలపై సుంకాలు పెంచిన ట్రంప్
- ఏపీలోని ఆక్వారంగంపైనా ప్రభావం
- ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు సమావేశం

వివరాలు 2లో..

# యువతకు ఉద్యోగాలు ఇవ్వండి



- ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ
- బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత
- తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ


**పెన్ పవర్ డెస్క్:**బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి

వివరాలు 2లో..

## మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- లిక్కర్ స్కాం వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన మిథున్ రెడ్డి
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశం
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న ధర్మాసనం

వివరాలు 2లో..



## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- భవిష్యత్తు మొత్తం 'ఏఐ'దే అన్న శ్రీధర్ బాబు
- సింగపూర్ కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ
- సింగపూర్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**భవిష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు ఈరోజు శ్రీధర్ బాబును సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి శ్రీధర్ బాబు వివరించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు తెలంగాణను హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. ఏఐ రంగంలో



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఆరోగ్యశ్రీని వదిలించుకుంటారా? కూటమి ప్రభుత్వంపై అనుమానాలు

ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. బకాయిలు పేరుకుపోవడంతో సోమవారం నుంచి ఎన్టీఆర్ హెల్త్ కేర్ (ఆరోగ్యశ్రీ) పథకం కింద వైద్యం చేయలేమని నెట్ వర్క్ ఆస్పత్రులు చేతులెత్తశాయి. దాదాపు రూ.3,500 కోట్లు బకాయి పెట్టడంతో తాము ఆస్పత్రులు నడపలేకపోతున్నామని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. సిబ్బందికి జీతాలు చెల్లించలేపోవడంతోపాటు శస్త్రచికిత్సలకు అవసరమైన సామగ్రిని కొనలేకపోతున్నామని చెబుతోంది. బకాయిలు చెల్లించాలని కూటమి ప్రభుత్వానికి 26 లేఖలు రాసినా దేనికీ స్పందించలేదని, ఈ పరిస్థితుల్లో బంద్ చేయడం తప్ప మరో మార్గం లేదని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ స్పష్టం చేశారు.ఆరోగ్యశ్రీ బకాయిలు పెరిగిపోవడంతో సోమవారం నుంచి ఎన్టీఆర్ హెల్త్ కేర్ సేవలు నిలిపివేశారు. బకాయిలు విడుదల చేయకపోతే సమ్మె చేస్తామని గత నెల 7న ప్రభుత్వానికి నెట్ వర్క్ ఆస్పత్రులు లేఖ రాశాయి. కానీ, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ రోజు నుంచి సమ్మె చేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఏపీలో మొత్తం రూ.3,500 కోట్లు బకాయి పేరుకుపోయినట్లు ఆయన చెప్పారు. ఇందులో దాదాపు రూ.2,500 కోట్లు గత వైసీపీ ప్రభుత్వం చెల్లించాల్సినదేనని ఆయన వెల్లడించారు. కనీసం రూ.1,500 కోట్లు అయినా చెల్లించి ఆస్పత్రులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించినా ప్రయోజనం లేదని, అందుకే సమ్మెకి దిగినట్లు చెప్పారు.

ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడంతో రోగుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతానికి అత్యవసర వైద్యం అందిస్తున్నా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆ సేవలు కొనసాగించలేమని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు తేల్చిచెబుతున్నాయి. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం ఆస్పత్రులు నడపలేకపోతున్నామని అంటున్నారు. మందులు, శస్త్రచికిత్స పరికరాల సామగ్రి సరఫరాదారులు కూడా తమకు డెలివరీలను నిలిపివేశారని చెబుతున్నారు. 2025-26 బడ్జెట్ లో ఆరోగ్యశ్రీకి రూ.4 వేల కోట్లు కేటాయించారని, అయితే తమకు పాత బకాయే సుమారు రూ.3,500 కోట్లు ఉందని నెట్ వర్క్ ఆస్పత్రులు వాపోతున్నాయి. కేటాయించిన బడ్జెట్ ప్రకారమైనా తమకు నిధులు సర్దుబాటు చేయాలని వేడుకుంటున్నాయి.అయితే, ప్రైవేటు ఆస్పత్రులు ఎంత ఒత్తిడి చేసిన ప్రభుత్వం స్పందించకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్రం ఆరోగ్యశ్రీని వదిలించుకోవాలని చూస్తుండటమేనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ లో ఆరోగ్యశ్రీని విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్ లో తక్కువ ప్యాకేజీ రేట్లు ఉన్నాయని, దాదాపు 1500 వ్యాధులను మాత్రమే కవర్ చేస్తుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ వల్ల రోగులకు అందే వైద్యం నాణ్యత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ప్రభుత్వ తీరుపై పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైజింగ్ ఏపీ అని పిలుచుకుంటూ పేదలకు ప్రాథమిక వైద్యం అందించలేకపోవడంపై ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీలో రూ.3,500 కోట్లు బకాయి పేరుకుపోవడం అవమానకరంగా ఉందన్నారు. గత తొమ్మిది నెలలుగా బకాయిలు చెల్లించకపోవడం పేదల ఆరోగ్యంపై ప్రభుత్వ చిత్తశుద్ధిని బయటపెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీని నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, బకాయిలు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు...
# మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా

- మొదటి పేజీ తరువాయి

కంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక చంద్రబాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినా ఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91 వేల మెజారిటీతో గెలిచా. మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు, మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజి, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నాం.

**భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం**

భారీ మెజారిటీతో గెలిపించినందునే నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చ లేకుండా ఆమోదం తెలుపుతున్నారు. రెండవ కేబినెట్ సమావేశంలోనే వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతి వచ్చింది. ఈ నెల 13న ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నాం.

## తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు... హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది

**పెన్ పవర్ డెస్క్:**ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ అధినేత జగన్ రేపు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడని... ఆయన హెలికాప్టర్ దిగకుండా ఆపే దమ్ము, శక్తి తమకు ఉందని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి సోదరులు రాజకీయం చేస్తున్నారని సునీత మండిపడ్డారు. వైసీపీ కార్యకర్త లింగమయ్య మరణంపై బాధ పడిన తొలి వ్యక్తి తానేనని ఆమె చెప్పారు. లింగమయ్యను హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేసేందుకు తాను ముందుంటానని చెప్పారు. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాటలు విని రాప్తాడు నియోజకవర్గంలో రాజకీయాలు చేయవద్దని జగన్ కు సునీత సూచించారు.

గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని జగన్ పై మండిపడ్డారు. వాహనాలను ఆపేసి కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతిని ఇచ్చారని అన్నారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ ఇప్పుడు రాప్తాడుకు వస్తున్నాడని దుయ్యబట్టారు. బీసీలపై జగన్ కు అంత ప్రేమ ఉంటే... రాప్తాడు ఇంఛార్జ్‌గా బీసీకి అవకాశం ఇవ్వాలని సవాల్ విసిరారు. జగన్ పర్యటన సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు సహనం కోల్పోవద్దని సునీత కోరారు.

## ముఖ్యంగా ఈ మూడు తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు

- మొదటి పేజీ తరువాయి

ఇటీవల రూపొందించిన న్యూట్రిఫుల్ యాప్ కు స్కోచ్ అవార్డు లభించింది. ఈ యాప్ ను 4 లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు" అని వివరించారు. కాగా, రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, పలు రకాల జబ్బులపై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చంద్రబాబు వివరించారు. అమరావతిలో గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకలు ఉండే ఆసుపత్రులు నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. కుప్పంలో డిజిటల్ హెల్త్ సర్వే సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. గుండె జబ్బులు, డయాబెటిస్, హైపర్ టెన్షన్, శ్వాసకోశ వ్యాధుల వంటి సమస్యలు కొన్ని చోట్ల విస్తృతంగా పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో అధికంగా హైపర్ టెన్షన్ కనిపిస్తోందని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్ల వల్ల కొన్ని జిల్లాల్లో మధుమేహం ఎక్కువగా ఉందని వెల్లడించారు.

## అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసిన కేంద్రం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్రం తాజాగా నిధులు విడుదల చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ మద్ధతుతో అమరావతికి రూ.4200 కోట్లు రిలీజ్ చేసినట్లు ప్రకటించింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధితో పాటు అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. నిధుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా అమరావతి అభివృద్ధికి నిధులు విడుదల చేసింది. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టులకు సైతం చేయూతనిచ్చింది.

వేల కోట్ల నిధులను ఇప్పటికే అందించింది. ఈ విషయంపై కూటమి పార్టీల ఎంపీలు మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల కృషి వల్లే రాష్ట్రానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. తాజాగా విడుదల చేసిన నిధులతో ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సామాన్యులకు షాక్... భారీగా గ్యాస్ ధరల పెంపు!

**పెన్ పవర్ డెస్క్:**వంట గ్యాస్ ధరను పంపిణీ సంస్థలు సిలిండర్‌కు రూ.50 పెంచాయని కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సోమవారం వెల్లడించారు. జనరల్ కేటగిరీ వినియోగదారులతో పాటు ఉజ్వల పథక లబ్ధిదారులకు కూడా ఈ పెంపు వర్తిస్తుందన్నారు. రేపటి నుంచే కొత్త ధరలు అమల్లోకి వస్తాయని మంత్రి తెలిపారు.

ఈ పెంపుతో 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధర సాధారణ వినియోగదారులకు రూ. 803 నుంచి రూ. 853కు, ఉజ్వల్ సిలిండర్ రూ. 503 నుంచి రూ. 553కు చేరనుంది. అటు... పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచగా, ఆ భారాన్ని చమురు కంపెనీలే భరించనున్నాయి.

## యువతకు ఉద్యోగాలు ఇవ్వండి

- మొదటి పేజీ తరువాయి

బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. సంబేపల్లి మండలం యర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో హెచ్ఎన్ఎస్ పీలేరు యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. రాయచోటి కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌కు వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. క్షతగాత్రులను కలెక్టర్ శ్రీధర్ పరామర్శించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం తాత్కాలికమే

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఏపీలోని ఆక్వారంగంపై కూడా పడింది. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఆక్వా రంగంపై అమెరికా టారిఫ్ ల ప్రభావం తాత్కాలికమేనని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆక్వా సమస్యలపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన నేడు కీలక సమావేశం జరిగింది. ఆక్వా రంగ నిపుణులు, వ్యాపారులు, అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. అమెరికా సుంకాలు, ఆక్వా రంగానికి ఇబ్బందులపై చర్చించారు.

ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఆక్వా రంగాన్ని తిరిగి

గాడిన పెట్టేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతులపై ఆధారపడకుండా దేశీయ ఆక్వా ఉత్పత్తులను సద్వినియోగం చేసుకుందాం అని సాగుదారులకు పిలుపునిచ్చారు. రైతులు, సీడ్స్ ఉత్పత్తిదారులు, నిపుణులు, ఫీడ్ తయారీదారులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

- మొదటి పేజీ తరువాయి

ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలను నెలకొల్పుతున్నామని చెప్పారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీతో పాటు ఇతర రంగాల్లో 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... కరీంనగర్, వరంగల్ లాంటి నగరాలకు కూడా విస్తరిస్తున్నామని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్, టెక్నాలజీ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఏపీ లిక్కర్ స్కాం వ్యవహారంలో మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఏపీ సీఐడీని ధర్మాసనం ఆదేశించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆయనపై చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హాయాంలో మద్యం అమ్మకాలలో అక్రమాలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో పలువురిని నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డిని మాత్రం ఇంకా నిందితుడిగా చేర్చలేదు. అయితే, తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందనే భావనలో ఉన్న మిథున్ రెడ్డి ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేశారు. అయితే, ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండానే బెయిల్ ఎలా ఇవ్వగలమని హైకోర్టు తెలిపింది. మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను తిరస్కరించింది. దీంతో, మిథున్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్ ను ఈరోజు విచారించిన సుప్రీంకోర్టు... తాము ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సీఐడీని ఆదేశించింది.


## వక్ఫ్ వివాదం... బీజేపీ నేత ఇంటికి నిప్పు

వక్ఫ్ సవరణ బిల్లు చట్టరూపం దాల్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేయడంతో బిల్లు చట్టంగా మారింది. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మణిపూర్ బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మొహమ్మద్ అస్కర్ అలీ ఇంటిపై దాడి జరిగింది. దాదాపు 8 వేల మందితో కూడిన గుంపు ఆయన ఇంటికి నిప్పు పెట్టింది. దీంతో, ఆయనకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ దాడితో పోలీసులు అలర్ట్ అయ్యారు. అస్కర్ అలీ ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ముస్లిం సమాజానికి అస్కర్ క్షమాపణ చెప్పారు. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడొద్దని హెచ్చరించారు. తుపాకులు, కత్తులు, కర్రలు, రాళ్లు వంటి వస్తువులు దగ్గర ఉంచుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు.

## సుప్రీంకోర్టు తీర్పును నేను అంగీకరించను

**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమ బెంగాల్ లో 25 వేల ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. కొత్త నియామకాలను చేపట్టాలని బెంగాల్ ప్రభుత్వానికి సూచనలు చేసింది. సుప్రీం తీర్పుపై ఉపాధ్యాయులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పును తాను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోనని అన్నారు. తనను జైల్లో పెట్టినా సరే... సుప్రీం తీర్పును అంగీకరించనని చెప్పారు. ఇలా మాట్లాడుతున్నందుకు కోర్టు ధిక్కరణ కింద తనను జైల్లో పెట్టొచ్చని అన్నారు. తాను బతికున్నంత కాలం ఎవరూ ఉద్యోగం కోల్పోరని చెప్పారు. అందరి ఉద్యోగాలను కాపాడే బాధ్యత తనదని అన్నారు. తనను సవాల్ చేసే వాళ్లకు సమాధానం ఎలా చెప్పాలో తనకు తెలుసని చెప్పారు.

పెన్ పవర్ ప్రకాశం



# వైసిపిలో జోష్ పెంచేదెవరు..?

## మండల కన్వీనర్ లేకపోవడంతో నాయకుడు ఎవరంటు చర్చలు..!

## కూటమి అవినీతిపై గళమెత్తే వారికోసం ఎదురు చూపులు..

**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 7**

పుల్లల చెరువు మండలంలో వైసీపీ పార్టీని బలోపేతం చేయడంలో ఎమ్మెల్యే వెనుక పడ్డారన్న అభిప్రాయం పార్టీ కార్యకర్తలు నుండీ విమర్శలు గట్టిగానే వినబడుతున్నాయి.గతంలో పుల్లల చెరువు మండలంలో వైసీపీ పార్టీ యే కార్యక్రమం చేపట్టినా నియోజకవర్గంలో ఉన్న అన్నీ మండలాలకన్నా పుల్లల చెరువు మండలం పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేయడంలో ముందుటుంది.ఇప్పుడు మండలంలో ఆ పరిస్థితి ఐతే లేదు.వైసీపీ పార్టీ యే కార్యక్రమం చెయ్యాలన్న ముందుండి నడిపించే నాయకుడు లేకపోవటమే ఇందుకు కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.పుల్లల చెరువు మండలంలో వైసీపీ నాయకులు ఉన్నారా అన్న సందేహం కలుగుతుంది.మండల కన్వీనర్ పదవి ఖాళీ ఐయ్యి దాదాపుగా 14 నెలలు గడుస్తున్నా...ఇప్పటికీ మండల కన్వీనర్ నీ ప్రకటించక పోవడంతో పార్టీ కేడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మండలంలో పార్టీ తరపున కార్యకర్తలే పార్టీ కార్యక్రమాలు అరకొర చేపడుతున్నారు.నాయకులు మాత్రం తమకు ఏమీ పట్టవనట్టుగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతూ మండలంలో పార్టీనీ గాలికొదిలేసి ఎవరు పనులు వారు చూసుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.మండల కన్వీనర్ నీ ప్రకటించక పోవటంలో ఆంతర్యం ఏమిటి అనే సందేహాలు కార్యకర్తల మదిలో మెదులుతుంది.అధికార పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తున్నా ఒక్క నాయకుడు కూడా స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నా ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. మరోవైపు అధికారపక్షం దూకుడుగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వైసీపీ నాయకులు వెనకడుగు వేస్తున్నారు.ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి యే ఒక్క నాయకుడు ముందుకు రావడం లేదు.అధికార పార్టీని ఎలా ఎదుర్కోవాలనే విషయంలో మండల నాయకులు ముందుకు రావడం లేదని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ వ్యతిరేకత పెంచడానికి పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిందిపోయి అధికార పార్టీ నాయకులతో లాలుచ్చి పడుతున్నారని కార్యకర్తలు వాపోతున్నారు.దీంతో పార్టీ నాయకులు ఎమ్మెల్యే నాయకత్వానికి భిన్నంగా ఉన్నారని.. అందకే మండలంలో పార్టీ కార్యక్రమాలు విఫలమవుతున్నాయన్న ప్రచారం జరుగుతోంది.2019లో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో ఇద్దరు నాయకులు కార్యకర్తలను రెండు వర్గాలు ఏర్పాటు చేసీ మండలాన్ని భ్రష్ట పట్టించారన్నా విమర్శలు ఉన్నాయి. ఆ ఇద్దరు నాయకుల స్వార్ధం కోసం పార్టీ కార్యకర్తలు ఎంతగా నలిగి పొయారో ఇట్టే అర్థమవుతుంది.వారిద్దరి స్వార్థం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పార్టీ తరపున ఇద్దరినీ పోటీ చేయించి పైచాచికానందం పొంది, పోటీ చేసిన కార్యకర్తలకు నష్టం మిగిల్చారు.ఇప్పటికైనా పుల్లలచెరువు మండలంలో వైసిపి పార్టీ మండల కమిటీలను గ్రామ కమిటీలను వేసి పార్టీని బలోపేతం చేయాలని వైసీపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు కోరుకుంటున్నారు.

## పేదల గృహాల నిర్మాణాన్ని

# వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07**

జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎంపిడిఓలను, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, వర్క్ ఫ్రమ్ హోం సర్వే,సీ జిఎస్డబ్ల్యుఎస్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, పోషణ్ పక్వాడా కార్యక్రమం అమలు, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, గ్రామ పంచాయతీల వర్గీకరణ సర్వే , జియో కో ఆర్డినేట్స్ తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాట్లాడుతూ రానున్న మే, 31 వతేదీ






నాటికి జిల్లా వ్యాప్తంగా 8 వేల 839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలనీ లక్ష్యానికి గాను ఇంతవరకు కేవలం 2 వేల 664 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తి అయ్యిందని, ప్రస్తుత వేసవిలో ఇళ్ల నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంటుంది కావున ఇంజనీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన లబ్దిదారులకు అందించే అదనపు ఆర్థిక సహాయంపై, ప్రభుత్వం ఉచితంగా అందించే ఇసుక, రాయితీపై అందించే సిమెంట్, నిర్మాణ సామాగ్రి, తదితర విషయాలపై లబ్దిదారులకు అవగాహన కలిగించి, ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న మండలాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్దేశించిన సమయంలో లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టే గృహ నిర్మాణాలను త్వరగా పూర్తీ చేసేలా సంబంధిత మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో పిల్లలు, మహిళల పోషకాహార స్థితిలో మెరుగుదల సాధించడానికి ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని రోజుకు ఒక కార్యక్రమంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బేబి పుట్టిన తరువాత మొదటి 1000 రోజులపై దృష్టి పెట్టడం, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, కౌమారదశలో ఉన్న బాలికలు, 06 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడమని కలెక్టర్ తెలిపారు. ఐసిడిఎస్., విద్య, హెల్త్, ఎంపీడిఓలు, మునిసిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రాబోవు మూడు నెలలకు సంబందించి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్ల నిర్మాణం పూర్తి చేయుటకు క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,500 ఫారం పాండ్ల నిర్మాణాలు లక్ష్యం కాగా ఈ వారం ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ఫారం పాండ్ నిర్మాణం పూర్తీ చేసేలా ఫీల్డ్ అసిస్టెంట్స్ కృషి చేయాలన్నారు. అలాగే నిర్దేశించిన లక్ష్యం మేరకు పని దినాలు కల్పించాలన్నారు. జిల్లా లో ఏప్రిల్, మే నెలలో మూగ జీవాలకు త్రాగు నీరు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని, అందులో భాగంగా పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టుటకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పనులు జరుగు ప్రదేశాల్లో త్రాగునీరు, షేడ్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ ఎస్ ప్యాకెట్స్ సిద్దంగా ఉంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సగటు కనీస వేతనం రోజుకు 300 రూపాయలు తగ్గకుండా ఉండేలా ఫీల్డ్ అసిస్టెంట్స్ వేజ్ సీకర్స్కు అవగాహన కల్పించి పనులు చేయించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. డిఎల్డిఓ లు, ఎంపిడిఓ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి వర్క్ ఫ్రమ్ హోం సర్వే యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకటనాయుడు, ఆర్డబ్ల్యుఎస్. ఎస్ఈ బాల శంకర రావు, సిపిఓ వేంకటేశ్వర రావు, పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమిషనర్లు, డిఎల్.డి.ఓ లు, ఎంపిడిఓ లు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో మీ పిల్లల ను చేర్చండి

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) విద్యార్థినులకు ఉన్నతమైన విద్య అందించేందుకు ప్రతిష్టాత్మకంగా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనదని, ఆర్థికంగా వెనుకబడ్డ కుటుంబాల బాలికలకు ఉచితంగా విద్య, వసతి, భోజనం అవకాశాలు ఈ విద్యాలయాల్లో కల్పించబడతాయని సోమవారం శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుండి ఇంటర్ ఫస్ట్ ఇయర్ కు, 7,8.9,10 ,12 తరగతులలో మిగిలిన సీట్లకు ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీక రించబడతాయని, అర్హులైన/ ఆసక్తి వున్నవారు వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు. మన గిద్దలూరు నియోజవర్గం లో అర్థ వీడు, బెస్తవారిపేట, రాచర్ల కొమ రోలు మండలం (రాజుపాలెం) లలో కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, మన నియోజకవర్గంలో ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు/ యువతులు వారి చిన్నారుల దరఖాస్తులు వెంటనే సమ ర్పించగలరని తెలియజేశారు. ఇది రాష్ట్రంలోని బాలికా విద్యకు పట్టం కట్టే మరో అడుగని, మన బాలికలు విద్యా పురోగతిలో ముందుండేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అశోక్ రెడ్డి తెలియజేశారు.



# లోప రహితంగా మూల్యాంకనం నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదేశం**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07**

ఒంగోలు లోని డి.ఆర్.ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న పదో తరగతి మూల్యాంకన ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. ఈ నెల 3వ తేదీ నుండి మూల్యాంకన ప్రక్రియ జరుగుతున్నది. చీఫ్ ఎగ్జామినర్లు 113 మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 680 మంది, స్పెషల్ అసిటెంట్లు 226 మంది, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్స్ 9 మంది మొత్తం 1,028 పరీక్ష పేపర్ల మూల్యాంకన ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారు. వీరు సుమారు 1,78,218 విద్యార్థుల పేపర్లు దిద్దాల్సివుంటుంది. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించాలని అలాగే మూల్యాంకన ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఎగ్జామ్స్ ఏసీ శివ కుమార్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు ధ్రువీకరణ పత్రాలు అందజేత



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07**

దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ప్రభుత్వం నుంచి అవసరమైన సర్టిఫికెట్లు, సహాయము అందేలా చూస్తామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. సోమవారం గ్రీవెన్స్ హాలులో ముగ్గురు ట్రాన్స్ జెండర్లకు ధ్రువీకరణ పత్రాలను ఆమె అందించారు. వినికిడి సమస్య ఉన్న ఒక మహిళకు సహాయపడేలా హియరింగ్ మిషన్ కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ కు 92 ఫిర్యాదులు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ నిర్వహించారు. అందిన 92 ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తానా, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.





# శివం శరణాలయంలో బౌద్ధ బిక్షువులచే విశ్వశాంతి మహాహోమం







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 07**

స్థానిక అన్నవరపాడు లోని శివం శరణాలంలో సోమవారం భౌద్ధ భిక్షువుల పర్యటన జరిగింది. జపాన్ కు చెందిన యుషీ షావోలిన్, శ్రీలంకకు చెందిన భౌద్ధ హీన్ లు శరణాలయానికి విచ్చేశారు. వారికి శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహా రుద్రాభిషేకం, విశ్వ శాంతి కల్యాణం నిర్వహించగా బౌద్ధ భిక్షువులు వాటిలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం వారు గోవును శరణాలయానికి దానం ఇచ్చారు. సకల జనుల శ్రేయస్సుకై ఏకాదశ మహా రుద్రాభిషేకం నిర్వహించారు. నాలుగు నిరుపేద కుటుంబాల వారికి వైద్యం, జీవనోపాధి కోసం 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాపట్ల ఆదిలక్ష్మి కి 20 వేలు, ఉదరగుడి ఈశ్వరమ్మకి 5 వేలు, పునమిల్లి పురంధేశ్వరికి 10 వేలు, పెద్దినేని రమణకు 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం బౌద్ధ భిక్షువులు ను శరణాలయం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ శాంతి కోసం హోమం నిర్వహించటం, కుల మత భేదం లేకుండా నిరుపేదలకు సహాయం చేయటం అభినందనీయమని అన్నారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మానవత సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు రాజేశ్వరి, నాగరాజు,సురేష్, తిరుమల, సులోచన, ప్రసన్నకుమారి, రాజ్యలక్ష్మి, కావ్య, వెంకటరత్నం, సుబ్బులు తదితరలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ప్రారంభం

# ఆశజనక భవిష్యతు...






**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలో సోమవారం నాడు మండల పరిధిలో అన్ని గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య అధికారులు మాట్లాడుతూ మీలో చుట్ట బీడీ సిగరెట్ తాగే అలవాటున్న వారు నేటి నుంచి పూర్తిగా మానుకోవాలని అని అట్లు కాని పరిస్థితులకు క్యాన్సర్కు గురి కావచ్చని తెలియజేశారు. ఊపకాయం కారణంగా బీపీ షుగర్ కొలెస్ట్రాలు గుండె జబ్బులు వంటివి రాకుండా ఉండటానికి ఆహార నియమాలు పాటించాలని హితవు పలికారు. బిపి షుగర్ గుండెజబ్బులు మూత్రపిండ వ్యాధులు మొదలైన దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తప్పకుండా వ్యాయామం చేయాలని మందులు వాడుకుంటూ అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రం వద్ద తగు సలహాలు సూచనలు తీసికోవాలని అన్నారు. చెన్నిపాడు గ్రామములో విద్యార్థులు వృద్ధుల కు ఆరోగ్య జాగ్రత్తలూ ,ఆహారపు అలవాట్లు ,పరిసరాలు పారిశుధ్యం ,ప్రాణాయామం,వ్యాయాయం,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు,జీవన శైలి వంటింటి అంశల పట్ల అవగాహన మరియు సందేహాలు గూర్చి చర్చించడం జరిగింది. అనంతరం విద్యార్థుల తో కలిసి చిన్నపాటి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రవి కిరణ్ కృష్ణ చైతన్య మల్లిఖార్జున ఉమీరా ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సదరం సర్టిఫికెట్స్ స్లాట్ సంఖ్య పెంచాలి

**- డివైఎఫ్ఐ వినతి**

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07**

వికలాంగుల సర్టిఫికెట్స్ తీసుకునేందుకు నిర్వహించే సదరం క్యాంపులో స్లాట్ సంఖ్యను పెంచాలని డివైఎఫ్ఐ కమిటీ నాయకులు సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ కి వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా డైఫీ జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు మాట్లాడుతూ పాత వాళ్లకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ అనే పేరు తో రెగ్యులర్ జరిగే సదరం క్యాంప్ గత 6 నెలల క్రితం ఆగిపోయి కొత్తగా అప్లై చేసుకునే వారు గ్రామ,వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఇప్పుడు ఉన్న లోకో మోటార్స్ (చేతులు, కాళ్ళు,ఇతర ఏమి విరిగిన ) సదరం స్లాట్ సంఖ్య 15 మందికి మాత్రమే అది కూడా జిల్లాలో గిద్దలూరు ఒక సెంటర్ ఒంగోలు రిమ్స్ రెండో సెంటర్స్ అంటే జిల్లాలో రెండు సెంటర్స్ మాత్రమే ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ సానుకూలంగా స్పందించి సదరం స్లాట్ సంఖ్య 15 నుంచి పెంచుతామని, అదేవిధంగా సదరం క్యాంప్ ల సంఖ్య ను కూడా పెంచుతామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైఫీ నగర కార్యదర్శి దానియేలు, శివ,రాజు, రోసి బాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాల నరసింహులుకు ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి

**అయ్యవారిపల్లి లో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదం -అబ్బూరి బాల నరసింహులు చెందిన పూరిల్లు దగ్ధం.**

**సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలి ఉన్న బాల నరసింహులు కు**

**5,000 ఆర్థిక సహాయం అందించిన నల్లగుంట్ల ఎంపీటీసీ వెంకటేశ్వర రెడ్డి.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 7**

కొమరోలు మండలం నల్లగుంట్ల పంచాయతీలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలి ఉన్న అబ్బూరి బాల నరసింహులు కుటుంబానికి నల్లగుంట్ల ఎంపిటిసి సభ్యులు చెన్నారెడ్డి వెంకటేశ్వర రెడ్డి సోమవారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అబ్బూరి బాల నరసింహులు తన తల్లిదండ్రులతో కలిసి ఆ గ్రామంలో ఆదివారం రాత్రి జరుగుతున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాన్ని తిలకించేందుకు వెళ్లారు .ఆయన నాయనమ్మ ఇంటి ఆరు బయట పందిరి కింద పడుకొని ఉండింది. అయితే రాత్రి 8 గంటల తర్వాత ఆ ఇంటిలో నుంచి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. అది గమనించిన గ్రామస్తులు ఆ వృద్ధురాలిని అతి కష్టం మీద సురక్షిత ప్రాంతానికి తరలించి ప్రాణాలు కాపాడారు. బాల నరసింహులు అతని తల్లిదండ్రులు ఇంటి వద్ద లేకపోవడంతో అగ్ని ప్రమాద సమయంలో ఇంటిలోని చిన్న వస్తువును కూడా కాపాడుకోలేకపోయారు .దీంతో ఆ ఇల్లు పూర్తిగా దగ్ధమై ఇంటిలోని బంగారు వెండి నగలు, నగదు, బియ్యం, వంట సామాను ,దుస్తులు, బాల నరసింహులు విద్యార్థులు చెందిన సర్టిఫికెట్లు అన్నీ కూడా అగ్నికు ఆహుతి అయ్యాయి దీనితో బాల నరసింహులు కుటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయింది. బాల నరసింహులు ఆవేదనను, దీనస్థితిని తెలుసుకున్న నల్లగుంట్ల ఎంపిటిసి సభ్యులు చెన్నారెడ్డి వెంకటేశ్వర రెడ్డి అయ్యవారిపల్లి గ్రామానికి వెళ్లి బాల నరసింహులు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా అందవలసిన సహాయం గురించి తాను కృషి చేస్తానని ఆయన బాల నరసింహులు ధైర్యం చెప్పారు. ఆ కార్యక్రమంలో నల్లగుంట్ల, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అనుచరులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రిలియంట్ కంప్యూటర్స్ 30వ వార్షికోత్సవ వేడుకలు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 07**

సోమవారం అంజయ్య రోడ్డు లో గల సంస్థ ప్రధాన కార్యలయంలో బ్రిలియంట్ కంప్యూటర్స్ 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ న్యామతుల్లా బాషా, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తహుర భారీ కేక్ కట్ చేసి సిబ్బంది, విద్యార్థులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో డాక్టర్ న్యాయతుల్లా బాషా మాట్లాడుతూ సాంకేతిక విద్యతో అత్యంత ఉపయోగ కరమైన కోర్సులను ప్రకాశం జిల్లాకు అందించడంలో సంస్థ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా వంద మంది పేద విద్యార్థులకు జాబ్ ఓరియంటెడ్ కోర్సులు పూర్తిగా ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 10 వ తేదిలోపు సంస్థ ప్రధాన కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సంస్థ కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ అఖిల్, టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగిని పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

రాచర్ల మండలం, గౌతవరం గ్రామంలో రిటైర్డ్ ఉద్యోగి, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు బాకీ నరసింహారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం ఆయన నివాసానికి వెళ్లి, పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అధైర్య పడకుండా సమయానికి ఆహారం తీసుకొనుచూ, మెడిసిన్ వాడాలని సూచించారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్ స్థానిక నాయకులు కూడా పరామర్శించారు.

# ఎమ్మెల్యే ముత్తుములను ఘనంగా సన్మానం

**కంభం ఎఎంసి చైర్మన్ గా ఎన్నికైన పూనూరు భూపాల్ రెడ్డి**

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని, కంభం ఏ ఎమ్ సి చైర్మన్ గా ఎన్నికైన పూనూరు భూపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, తనను గుర్తించి ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కు, తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించను - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07**

మీ కోసం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు.



సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ .బి. చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, మాధురి, డిప్యూటి కలెక్టరు పార్ధసారధి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ






**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07**

ఒంగోలు ఉప రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం మోటారు, సైకిళ్లు, మోటార్ కార్ల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడము ఓవర్ స్పీడు, సరియైన పత్రములు లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 263 వాహనములు తనిఖీ చేసి 44 కేసులు నమోదు చేసి, అపరాధ రుసుము రూ. 1,36,000/- విధించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ. కిరణ్ ప్రభాకర్, కె. రామచంద్ర రావు, ఎల్ సురేంద్ర ప్రసాద్, సహాయ మోటార్ తనిఖీ అధికారులు యు. ధర్మేంద్ర, బి. భానుప్రకాష్ ఆధ్వర్యంలో వాహనాలను సంయుక్తంగా ఆర్ టి సి బస్టాండ్ సెంటర్, ఒంగోలు నందు తనిఖీలు నిర్వహించారు.

## ఆరోగ్యం తోనే ఆయుష్షు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

యువ ప్రగతి పథం స్వచ్ఛందసంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరులోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలా గుల కు ప్రత్యేక పాఠశాల పిల్లలకు సోమవారము నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం శుభ సందర్భం గా మజ్జిక ల ప్యాకెట్లు , మంచినీటి అవసర ముఖనకు ఉపయగించు వాటర్ క్యాన్ , పండ్లు బ్రేడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆరోగ్యంతోనే ఆనందం సంతోషం కలుగుతుంది మనిషికి ఆరోగ్యం ను మించిన ఆస్తి మరొకటి ఏదీ లేదన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం , పరిశుభ్రత పై శ్రద్ధ చూపి వేసవి కాలం అధిక శాతం మంచినీరు రాగి జావా నిమ్మ రసం కొబ్బరి నీరు చల్లని మజ్జిగ పుచ్చకాయలు అధి కశాతం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యులు సిద్దయ్య రత్నం భార్గవ్ నాగరాజు శ్రీనివాసులు సమీర్ కాశయ్య నాయబ్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.



## క్విస్ కళాశాలలో ప్రారంభమైన
# ఐదు రోజుల డ్రోన్ వర్క్ షాప్

**- ఎన్ ఐటీ రూర్కెలా, క్విస్ కాలేజి సంయుక్త నిర్వహణ**

**- సెంట్రల్ గవర్నమెంట్ సౌజన్యంతో బూట్ క్యాంప్**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 07**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీ, వినియోగంపై ఐదు రోజుల బూట్ క్యాంప్ సోమవారం ప్రారంభమైంది. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ ఐటీ రూర్కెలా సంయుక్తంగా ఈ క్యాంప్ ని నిర్వహిస్తున్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారి సౌజన్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలిపారు. రామానుజన్ సెమినార్ హాలులో సోమవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఐటీ మిశ్ర ప్రొఫెసర్ కౌశిక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చీఫ్ కో - ఆర్డినేటర్ గా ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ డాక్టర్ బాలాజి వ్యవహరించగా క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కౌశిక్ కుమార్ మాట్లాడుతూ.. డ్రోన్ టెక్నాలజీ రానున్న కాలంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి అవకాశం రావడం మీరందరూ చేసుకున్న అదృష్టం అని, దాన్ని సద్వినియోగ పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించిన మాట్లాడిన డాక్టర్ సుబ్బారావు డ్రోన్ టెక్నాలజీ అనేది భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎన్ ఐటీ రూర్కెలా లాంటి పెద్ద ఇన్ స్టిట్యూషన్స్ నుంచి ఇలాంటి వర్క్ షాప్ లు జరగడం మీకు ఎంతగానో ఉపయోగకరం అని అన్నారు. ఈ సర్టిఫికెట్ కి చాలా విలువ ఉంటుందని, నిజానికి ఇలాంటి అవకాశం చాలా అరుదుగా లభిస్తుందని, క్విస్ కళాశాల విద్యార్థులకు మీకు లభించడం అదృష్టంగా భావించి దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్విస్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు చక్కటి విద్యను, రిసెర్చ్ వర్క్ చేసేలా చక్కటి అవకాశాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో డ్రోన్ వినియోగం విపరీతంగా పెరిగిందని, విజయవాడ వరదల్లో, పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి క్షుణంగా ప్రతి అంశాన్ని తెలిసి నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ ఐటీ రూర్కెలా వారు కార్యక్రమంలో పాల్గొన్న కాలేజి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ చల్లారామ్, హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి బూట్ క్యాంప్స్ వల్ల తమకు మరిన్ని విషయాలు తెలుస్తాయని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి వర్క్ షాప్ లను సద్వినియోగం చేసుకుంటామని తెలియజేశారు.

## కుటుంబ సాధికార సారధులను నియమించాలి

**డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు**

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

చంద్రశేఖరపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి






ఆదేశాల మేరకు 30 కుటుంబాలకు ఒకరిని కుటుంబ సాధికారిక సారధుల పేరు మీద కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి 30 కుటుంబాలకు సాధికారిక సారధి ఇన్చార్జిగా వ్యవహరించాలని, టిడిపి పార్టీలో కష్టపడి పార్టీని గెలిపించిన కార్యకర్తలను గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించాలని తెలిపారు ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారధి విభాగం ఉంటుందని ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకు విభాగం పని చేస్తుందని అన్నారు మన మండలంలోని పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తించి 30 కుటుంబాలకు సాధికార సారధి ని నియమించుటకు ఈ సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు మండలంలోని పంచాయితీలోని గ్రామాలలో కార్యకర్తలను గుర్తించి 30 కుటుంబాలకు సాధికార సారధిని నియమించాలని తెలిపారు సాధికారిక సారధిని ఇన్చార్జిగా వ్యవహరించి ప్రజల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్. సి. మాలకొండయ్య, సిఎస్పురం ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, కోనంగి వెంకట కొండయ్య, అట్లూరి రామకృష్ణంరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలి

**- కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త బి ఆర్ గౌస్**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 07**

పేదవారికి వైద్య చికిత్సలు అందించిన వైద్యశాలలకు ఆరోగ్యశ్రీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి, ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బి ఆర్ గౌస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని, పేరుకే రైజింగ్ స్టేట్ అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పరిపాలనలో పేదల ఆరోగ్య సంజీవని ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారిందని, పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేకుండా పోయిందని,పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని, ఆరోగ్య శ్రీ కి రూ.3500 కోట్లు పెండింగ్ బకాయిల ను చెల్లించేందుకు ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలిపించి,తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని గౌస్ డిమాండ్ చేశారు.

## పన్నుల చెల్లింపులో 5 శాతం రాయితీ అనగానే

**బారులు తీరిన పన్ను చెల్లింపు దారులు**




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం లో సోమవారం నాడు ఏర్పాటుచేసిన రెండు ప్రత్యేక కౌంటర్ల నందు ఐదు శాతం ఇంటి పన్ను తగ్గింపుతో పన్ను చెల్లించుటకు అవకాశం ప్రభుత్వం అవకాశం కల్పించటంతో పట్టణ ప్రజలు కౌన్టర్ వద్ద బారులు తీరారు. నగర పంచాయతీ వారికి ఎప్పటికప్పుడు మంచినీటి ఏర్పాటు ఎవరు నిలబడకుండా కుర్చీల,, ఎండ పడకుండా షామియానా ఏర్పాటు చేశారు పన్ను కట్టుటకు పట్టణ ప్రజలు సుముఖంగా ఉన్నందుకు వారికి కమీషనర్ ఐ శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపినారు అలాగే ఇంటి పన్నుపై 5 శాతం తగ్గింపు అవకాశం ఈనెల 30 వరకు మాత్రమే ఉంటుందని పట్టణ ప్రజలు ఈ సువర్ణవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఐ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు పన్ను చెల్లింపుదారులకు ఇబ్బందులు లేకుండా నగర పంచాయతీ ఏర్పాటు చేసిన వసతులపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తపరిచినారు.

## డెహ్రాడూన్ లో చింతన్ శివిర్ సదస్సులో పాల్గొన్న మంత్రి డాక్టర్ డోలా

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఏప్రిల్ 07**

ఎస్సిల విద్య, ఆర్థిక, సామాజిక సాధికారికత అంశాలపై ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో జరిగిన చింతన్ శివిర్ సదస్సుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్ లో నేడు, రేపు రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు హాజరయ్యారు. మొదటి రోజు ఈ సమావేశంలో.. దివ్యాంగుల సంక్షేమం, ఎస్సీ విద్యార్థులకు పోస్టుమెట్రిక్, ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్పులు, ఎస్సి హాస్టళ్ల నిర్మాణం, మరమ్మతులు, ప్రధానమంత్రి యంగ్ ఎచీవర్స్ స్కాలర్షిప్ అవార్డ్స్ వైబ్రంట్ ఇన్ ఇండియా ( పియం- యశస్వి ), పీఎం అజయ్ , అటల్ వయో అభ్యుదయ యోజన (ఏవివైఏవై ), ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పియం-ఏజివై), తదితర అంశాలపై ప్రజెంటేషన్, చర్చ జరిగింది. వీటితో పాటు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం అమలు, హిజ్రాల సంక్షేమంపై ప్రజెంటేషన్, చర్చ జరిగింది.



## పి.యం. జన మన్ పథకం అమలుపై మాగుంట ప్రశ్న



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 07**

గత 5 సం.లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. ప్రకాశం జిల్లాలో ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం (పియం జన్ మన్ పథకం) అమలు, పురోగతి, నిధులు, లబ్దిదారులు, అవగాహన కార్యక్రమాల గురించి ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నను లేవనెత్తారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, దుర్గాదాస్ ఉయ్ కీ సమాధానమిచ్చారు. దేశంలో 75 ఆదిమ దుర్భల గిరిజన సంఘాల ప్రజల (పివిటిజిఎస్) సామాజిక, ఆర్ధిక అభివృద్ధి కొరకు ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పి.యం. జన మన్) పథకాన్ని 2023 నవంబర్ 15 నుండి ప్రభుత్వం అమలుచేయుచున్నదని తెలిపారు. పి.యం. గతి శక్తి పథకం ద్వారా రాష్ట్రాల ద్వారా గ్రామాలలో నివసించే వీరి జనాభా వివరాలు సేకరించబడుచున్నదని, 2025 ఫిబ్రవరి 28 నాటికి వీరు దేశంలో 45,56,773 మంది ఉండగా, ఆంధ్రప్రదేశ్ లో 4,93,932 మంది వున్నారని తెలిపారు. దేశం మొత్తంలో 4.90 లక్షల ఇండ్లు, 8,000 కి.మీ. రోడ్లు, 1,000 సంచార మెడికల్ యూనిట్లు, 18,810 గ్రామాలకు పైపు నీటి సరఫరా, 2,500 అంగన్వాడి భవనాల నిర్మాణం, 500 వసతి గృహాలు నిర్మాణం, 4,543 గ్రామాలకు మొబైల్ టవర్లు, 1,42,133 గ్రామాలకు కరెంటు, కరెంటు లేని ఇళ్ళకు సోలార్ పవర్, 1,000 బహుళార్ధ సాధక కేంద్రాలు, 500 వి.డి.వి.కె.లు ఏర్పాటుచేయడం ఈ పథక లక్ష్యాలని, వీటిని 9 మంత్రిత్వ శాఖలు 11 ప్రాజెక్టుల ద్వారా సాధించబడుచున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా 41,935, 612, 1,859, 141, 266, 8, 25,054, 1,675, 1,545, 125, 73 అమలులో వుండగా, ప్రకాశం జిల్లాలో వరుసగా 686, 0, 31, 8, 0, 1, 19, 982, 611, 2, 0 – అమలులో ఉన్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## ముత్యాల నరేష్ రెడ్డి కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు

**అభినందనలు తెలిపిన దక్షిణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

చంద్రశేఖరపురం పట్టణంలోని ఓం శ్రీ పరాశక్తి తల్లి ట్యూషన్ పాయింట్ మరియు కోచింగ్ సెంటర్ ట్రైనర్ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రకాశం జిల్లా అడ్వైజర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ముత్యాల నరేష్ రెడ్డికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు పొందిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కుడారి తిరుపాలు మరియు దక్షిణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

## డాక్టర్ గీతను కలసిన దేశం పార్టీ యువ నాయకులు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 7**

స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీతను సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు డాక్టర్ గీత ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలుగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు యువ నాయకులు ఆమెను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు ముందుగా డాక్టర్ గీతను సాలువతో సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు డాక్టర్ గీతను కలసిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఆదిమూలపు రవి, దేశం నాయకులు మునగపాటి మదర్ వలి, షేక్ గౌస్ బాషా, ఏ శివ, ఓబుల్ రెడ్డి, బి హరికృష్ణ, ఎం చిన్న కొండయ్య తదితరులు ఉన్నారు.



# అయ్యవారిపల్లిలో అగ్ని ప్రమాదం

అబ్బూరి బాల నరసింహులు పూరిల్లు దగ్ధం.

ఏడు తులాల బంగారు నగలు, 1,50,000 నగదు ,సర్టిఫికెట్లు ఎల్ఐసి బాండ్లు గృహ సామాగ్రి బుగ్గిపాలు .

సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబ సభ్యులు.

అగ్ని ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు ఇంటిలో లేకపోవడంతో తప్పిన ప్రాణం నష్టం.

ఆరు బయట పందిరి కింద పడుకొని ఉన్న ముసలవ్వను కాపాడిన గ్రామస్తులు.

అతని ప్రమాదానికి కారణం గ్యాస్ సిలిండర్ లీక్ కావటమా? విద్యుత్ షార్ట్ సర్క్యూటా?







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 7**

కొమరోలు మండలం నల్లగుంట్ల పంచాయతీలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన అబ్బూరి బాల నరసింహులు పూరిలు దగ్ధమైంది. అగ్ని ప్రమాదంలో ఏడు తులాల బంగారు నగలు, 1,50,000 నగదు , విద్యార్హత సర్టిఫికెట్లు, ఎల్ఐసి బాండ్లతోపాటు బియ్యం బస్తాలు వంట సామాగ్రి మొత్తం కాలిపోయాయి. దీనితో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలిపోయారు. అందిన వివరాల మేరకు అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ వెలుపల అబ్బూరి బాల నరసింహులు కు చెందిన పూరిల్లు ఉన్నది. ఆ ఇంటిలో బాల నరసింహులు ,అతని తల్లిదండ్రులు నారాయణమ్మ ,మాల కొండయ్య, నాయనమ్మ లక్ష్మమ్మ నివాసం ఉంటున్నారు .ఆదివారం జరిగిన శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా ఆరోజు సాయంత్రం జరుగుతున్న దేవతామూర్తుల గ్రామోత్సవాన్ని తిలకించేందుకు బాల నరసింహులు, ఆయన తల్లిదండ్రులు రాత్రి 8 గంటల సమయంలో గ్రామంలోనికి వెళ్లారు. బాల నరసింహులు నాయనమ్మ ఇంటి బయట గల పందిరి కింద పడుకొని ఉండింది. ఇంటిలో నుంచి ఒకసారిగా మంటలు ఉవ్వెత్తున లేవటంతో గమనించిన గ్రామస్తులు ఇంటి బయట పడుకుని ఉన్న లక్ష్మమ్మను అతి కష్టం మీద సురక్షిత ప్రాంతానికి చేర్చి ఆమె ప్రాణాలు కాపాడారు. గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి విద్యుత్ సరఫరా నిలిపివేయించారు .ఆ సందర్భంగా గ్రామస్తులు బిందెలతో నీళ్లు పోసి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోయింది .ఆ ప్రమాదంలో బాల నరసింహులు ఇతరుల వద్ద గతంలో తెచ్చుకున్న అప్పును తీర్చేందుకు బంధువుల వద్ద తెచ్చి దాచుకున్న లక్షా 50 వేల రూపాయల నగదు, ఇంటిలో భద్రపరచుకుని ఉన్న ఏడు తులాల బంగారు నగలతో పాటు వెండి నగలు ,పది టిక్కీలా బియ్యం, దుస్తులు, వంట సామాగ్రి సర్వస్వం బుగ్గిపాలయింది . దీనితో బాల నరసింహులు కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలిపోయారు. బాల నరసింహులు డిగ్రీ వరకు చదువుకొని ఉండగా, అన్ని రకాల సర్టిఫికెట్లు కాలిపోయాయి. వాటితోపాటు ఎల్ఐసి బాండ్లు కూడా కాలిపోయాయి .బాల నరసింహులు ఇటీవల గ్రూప్ టు పరీక్షలకు, పంచాయతీ కార్యదర్శి పరీక్షలకు, రైల్వే శాఖ నిర్వహించే పరీక్షలకు హాజరయ్యేందుకు సమాయత్తమవుతున్నాడు. అయితే అన్ని రకాల సర్టిఫికెట్లు కాలిపోవడంతో బాల నరసింహులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాడు. అదృష్టవశాత్తు ఆ ఇంటికి సమీపంలో ఉన్న పొగాకు పందిళ్లకు మంటలు వ్యాపించలేదు. అదే జరిగి ఉంటే రైతులు కూడా తీవ్రంగా నష్టపోయేవారు. అగ్ని ప్రమాదంలో ఆ ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. అయితే గ్యాస్ సిలిండర్ లీక్ కావటం వల్ల అగ్ని ప్రమాదం జరిగిందా? లేక విద్యుత్ సరఫరా లో జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగిందా? అనే విషయాన్ని ధృవీకరించలేకపోతున్నారు. సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలి ఉన్న తన కుటుంబాన్ని ఆదుకోవాలని, కాలిపోయిన సర్టిఫికెట్ స్థానంలో కొత్త సర్టిఫికెట్లు పొందేందుకు సహకరించాలని బాల నరసింహులు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాడు. అగ్ని ప్రమాదం జరిగి సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలి ఉన్న అబ్బూరి బాల నరసింహులు కుటుంబాన్ని నల్లగుంట్ల గ్రామ సర్పంచ్ గుడిపాటి ప్రదీప్, వైసిపి నాయకులు గుడిపాటి ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఫోటో రైట్ అప్ అయ్యవారిపల్లి గ్రామం లో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన బాల నరసింహులు పూరిల్లు.

## శీలంవారిపల్లిలో ఘనముగా సీతారామచంద్రస్వామి ఊరేగింపు

**కొట్టే నారాయణ బ్రదర్స్ ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శన**

**గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన**









**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 7**

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీసీతారామచంద్ర స్వామివారి ఊరేగింపును ఘనముగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. శీలంవారిపల్లి గ్రామమునకు చెందిన కొట్టే నారాయణ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నెల్లూరు వారిచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. గ్రామోత్సవములో నిర్వహించిన కోలాట ప్రదర్శన గ్రామస్తులను అలరించింది. స్వామివారు గ్రామవీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు ఆకట్టుకుంది. డీజే తో పాటు డోలు సన్నాయి డప్పుల వాయిద్యాల సందడితో గ్రామోత్సవము భారీ భక్తజన సందోహం కోలహాలం నడుమ గ్రామంలోని ప్రధాన రోడ్ల మీదుగా కొన సాగింది. గ్రామస్తులు పురవీధులలో వారు పోసి స్వామివారికి పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు గ్రామోత్సవంలో భారీగా పాల్గొన్నారు. గ్రామోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోలాట ప్రదర్శన కళాకారులను అభినందించారు.

## హైందవ ధర్మం పట్ల అందరూ భక్తి భావంతో మెలగాలి

**జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి**





**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 7**

సనాతన ధర్మం, హైందవ ధర్మం పట్ల అందరూ భక్తి భావంతో మెలగాలని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి చెప్పారు తురిమెళ్ళ గ్రామంలోని లక్ష్మీ మాధవ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు బెల్లంకొండ కుటుంబాల ఆధ్వర్యంలో సాగిన గరుడ వాహన మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సనా తన ధర్మంలో వడి, గుడి, బడికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు వడి అంటే తల్లి జన్మస్థానం, గుడి దేవునికి నిలయమైన పవిత్ర దేవస్థానం, బడి అంటే మనం చదువుకున్న విద్యాసంస్థలుగా ఆమె వివరించారు ఈ మూడింటిని సనాతన ధర్మం, హైందవ ధర్మం పట్ల భక్తి భావం కలిగిన వారు విస్మరించకుండా అధిక ప్రాధాన్యత నివ్వాల్సి ఉందని విజయలక్ష్మి స్పష్టం చేశారు వివిధ స్థాయిల్లో, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు తురిమెళ్ళ గ్రామ దేవస్థానానికి తమ సహాయ సహకారాలు అందించాలని ఆమె సూచించారు కార్యక్రమంలో నిర్వహించిన కూచిపూడి నృత్యం, సంగీత నృత్యాలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, మద్దుల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు 446 ఎకరాలలో మొక్క జొన్న పంట నష్టం –గిద్దలూరు ఏడీఏ బాలాజీ నాయక్

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఏప్రిల్ 7:**

బేస్తవారిపేట మండలంలో ఏప్రిల్3తేదీన కురిసిన అకాల వర్షాలకు బేస్తవారిపేట మండలంలో దెబ్బతిన్న మొక్కజొన్న తోటలను గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ సోమవారం పరిశీలించారు. మండలంలోని బసినేపల్లి, ఎంపీ చెరువు పివిపురం పూసలపాడు మరియు మోక్షగుండం గ్రామాలలో మొక్కజొన్న పైరు దెబ్బతిన్నదని తెలియజేసినారు. మండలంలో మొత్తం 446 ఎకరాలు మొక్కజొన్న పేరు దెబ్బతిన్నదని రైతుల జాబితాను జిల్లా అధికారులకు ప్రాథమిక నష్ట నివేదికలు పంపించడం జరిగిందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సాంకేతిక వ్యవసాయ అధికారి షేక్ మహబూబ్ బాషా మరియు మండల వ్యవసాయ అధికారి జక్కం మేర్సీ, రైతు సేవ కేంద్రాల సిబ్బంది వై వెంకటలక్ష్మి, ఎన్ రామేశ్వరి, ఎం బాలకృష్ణ మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులు బాల్యం నుంచే విద్య తో పాటు క్రమశిక్షణ ,మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులకు నాణ్యమైన బోధన, నైతిక విలువలు ,బోధించాలి.

హై స్కూల్ స్థాయి బాలికలకు కరాటే శిక్షణ ఇవ్వాలి -ఆకతాయిలాగడాల గురించి పోలీసులకు సమాచారం అందించాలి.

కొమరోలు లోని నరేష్ రెడ్డి హై స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు ఉద్బోధ.









**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 7**

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ ,మంచి అలవాట్లు ,నైతిక విలువలు ,దేశభక్తిని అలవర్చుకోవాలని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు పేర్కొన్నారు. కొమరోలు లోని నరేష్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా ఆ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, కొమరోలు ఎస్సై జే నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి నాణ్యమైన విద్య తో పాటు నైతిక విలువలు ,క్రమశిక్షణ ,దేశభక్తి తదితర వాటి గురించి బోధించాలని ఆయన కోరారు. బాల్యంలో తొలిగురువు తల్లి కాగా, ఆ తరువాత చిన్నారులు ప్రాథమిక పాఠశాలలో చేరి విద్యను అభ్యసిస్తారని, అక్కడే వారికి నాణ్యమైన విద్యతోపాటు, నైతిక విలువలు ,దేశభక్తి మంచి అలవాట్లు అలవాడతాయని అన్నారు .అవే విద్యార్థులు భవిష్యత్తుకు ఎంతో దోహదపడగలవని ఆయన పేర్కొన్నారు .అందువల్ల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్యతో పాటు మంచి అలవాట్లను కూడా బోధించాలని ఆయన కోరారు. హైస్కూల్ స్థాయి బాలికలకు కరాటే శిక్షణ ఇవ్వాలని తద్వారా ఏదైనా ఆపదలో చిక్కుకున్నప్పుడు స్వయంగా వారికి వారు రక్షించుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. మహిళ ఉపాధ్యాయులు ,హై స్కూల్ స్థాయి బాలికలు శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన కోరారు. బాలికలు వారి తల్లిదండ్రుల వద్ద గల సెల్ఫోన్లో శక్తి యాప్ను డౌన్లోడ్ చేయించుకోవాలని ఆయన సూచించారు. హై స్కూల్ స్థాయి బాలికలనుంచి కళాశాల స్థాయి బాలికల వరకు ఆగతాయిల ఆగడాలు మితిమీరిపోతున్నట్లుగా నిత్యం టీవీలలో చూస్తున్నామని అందువల్ల అలాంటి సంఘటనలు జరిగిన వెంటనే బాలికలు ఉపాధ్యాయుల సహకారంతో పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. మహిళా ఉపాధ్యాయులు బాలికల ప్రవర్తన ,అలవాట్లు ,వారి సమస్యలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. పాఠశాల డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం జరుపుకుంటున్నదని ప్రారంభ సంవత్సరంలో 93 మంది విద్యార్థులతో ప్రారంభించిన పాఠశాల నేడు 450 మంది విద్యార్థులతో దిగ్విజయంగా నడుస్తున్నదని అన్నారు .గత నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు తమ పాఠశాల నుండి హాజరైన విద్యార్థులు సంతృప్తికరంగా పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు తమ సబ్జెక్టు సంబంధించి మాత్రమే బోధిస్తూ వారికి అందుబాటులో ఉన్నారని, అయితే తాను పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి రాత్రింబవళ్లు వారిని చదివించుకుంటూ వారితో కలిసి ఉన్నానని, దీనితో తనకు టెన్త్ విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడిందని అన్నారు అయితే పదో తరగతి విద్యార్థులు టెన్త్ పబ్లిక్ పరీక్షలు వ్రాసి పాఠశాలను వదిలి వెళ్లడం తనకు ఎంతో ఆవేదనను కలిగిస్తున్నదని, అయితే తమ పాఠశాలకు అనుబంధంగా శ్రీ ప్రగతి జూనియర్ కళాశాల ఉన్నందువల్ల పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులలో అధిక శాతం మంది తమ జూనియర్ కళాశాలలో చేరి తమకు అందుబాటులో ఉంటారనే తృప్తి కలుగుతుందని అన్నారు. తమ పాఠశాలలో టెన్త్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎక్కడ ఉన్నా చక్కగా చదువుకుంటూ మంచి ఫలితాలు సాధిస్తూ బంగారు భవిష్యత్తు వైపు పయనించాలన్నదే తమ ఆశయమని అన్నారు .తమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని దీనితో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నట్లుగా ఆయన తెలిపారు .ఆ కార్యక్రమంలో ప్రగతి జూనియర్ కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి తో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు చిన్న నర్సయ్య తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## శ్రీ రామ శోభాయాత్రలో పాల్గొన్న పాములపాటి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

శైవ క్షేత్ర వ్యవస్థాపక పీఠాధిపతులు శివ స్వామి తో కలిసి తాళ్లాయపాలెం శ్రీరామ శోభాయాత్రలో శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ శోభాయాత్ర బి.ఆర్.టి.యస్ రోడ్డు రామకోటి దగ్గర నుండి శివాజీ సెంటర్లోని ముత్యాలంపాడు గవర్నమెంట్ ముద్రనాలయం మీదుగా అసిత్ నగర్ వరకు శ్రీరామ భక్తులతో కన్నుల పండుగగా సాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి సత్యనారాయణ, దేవరపు మాలాద్రి, పాములపాటి నరేంద్ర, ప్రసాద్ సింగ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్‌కు ఘన నివాళులు

**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్7**

స్థానిక ఎస్సీ కాలనీ నందు సోమవారం తెలుగు బాప్తి చర్చ్ ఆవరణలో పామూరు మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ నివాళులు అర్పించారు. అనంతరం మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. కనిగిరి నియోజకవర్గ పాస్టర్స్ వైస్ ప్రెసిడెంట్ కే చిట్టిబాబు, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ పాస్టర్స్ వైస్ ప్రెసిడెంట్ కే చిట్టిబాబు, గౌరవ అధ్యక్షులు ఆర్ జోసెఫ్, సలహాదారుడు జి ప్రసాద్, ఎన్ ఏలియా, మండల అధ్యక్షుడు సిహెచ్ సుకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం. ఆనంద్ జోసెఫ్, ట్రెజర్ కె. ధానం, జాయింట్ సెక్రెటరీ. యశ్వంత్ పాల్, గంధం విలియం కుమార్ మరియు మండల పాస్టర్లు సువార్తకు విశ్వాసకులు భారీగా పాల్గొన్నారు.



# రామాయపట్నం పోర్టు దళిత నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా.

గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత.





**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 07:**

రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని, చేవూరును టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరుతూ సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో చేవూరు గ్రామ నిర్వాసితులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎక్కడైనా పోర్టు నిర్మాణం జరిగితే, ముందుగా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేసి, ఆ తరువాతే నిర్మాణ పనులు చేపడతారని, కానీ రామాయపట్నంలో ముందు పోర్టు నిర్మాణం చేపట్టారన్నారు. నష్ట పరిహారం చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. సర్వే నెంబర్ 553,591లో ఉన్న 31.50సెంట్లు చెరువు పోరంబోకు భూములు, గత 50 సంవత్సరాల నుండి చేవూరు గ్రామ దళితులు సాగుచేసుకొని జీవిస్తున్నారన్నారు. ప్రారంభ దశలోనే రోడ్డు కోసం ఎస్సీ భూములు తీసుకున్నారు. కానీ నష్ట పరిహారం చెల్లించ లేదని, చెరువు పోరంబోకు భూమిఅనే పేరుతో నష్టపరిహారం చెల్లించకుండా ఉండడం సరైనది కాదన్నారు. రికార్డులలో చెరువు అని ఉన్నప్పటికీ, బల్లపరుపుగా ఉంటుందని, ప్రభుత్వం వారు, ఏపీ మారిటోరియం బోర్డు చైర్మన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, దళిత భూములకు నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు, నూతల పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చేవురు గ్రామ అవసరాలు రీత్యా 1000 మీటర్లు వదిలివేసి భూసేకరణ చేయాలని, పోర్టుకు అనుబంధంగా, చేవూరు చెరువులో బాట్ ఏర్పాటు చేసి, టూరిజం అభివృద్ధి చేయాలని, భూసేకరణలో, భూములను వర్గీకరించి, పండ్ల తోటలు, రోడ్డుకు దగ్గరగా ఉన్న భూములకు, అధిక ధర నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గ్రీవెన్స్ లో కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి ఇరువురు బ్రహ్మయ్య, డీ.పిచ్చయ్య, డీ.దాస్, చేవూరు రాజగోపాల్, లక్ష్మిపతి, బ్రహ్మయ్య, రమణయ్య, చిన్నమ్మ, గగ్గయ్య, కృపయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు కేటాయించాలని కలెక్టర్ కి వినతి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఏప్రిల్ 7**

ఇంటి మరియు స్మశాన స్థలాలు కేటాయించాలని కనిగిరి నియోజకవర్గం పీసీ పల్లి మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామ ప్రజలు సోమవారం ఒంగోలులోని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మక్కపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామం లో గ్రామ కంఠ స్థలాన్ని గ్రామంలో ని కొందరు ఆక్రమించారని ఆమెకు తెలిపారు. ఊహ తెలిసినప్పటి నుంచి లక్ష్మక్కపల్లిలో నివాసం ఉంటున్నట్లు చెప్పారు . అప్పట్లో ప్రభుత్వం వారు తమ పెద్దలకు ఇచ్చిన ఇంటి నివేశ స్థలాల్లోనే గృహాలు కట్టుకొని నివసిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడు ప్రతి కుటుంబంలో పెళ్ళై పిల్లలు కలిగిన కుటుంబాలు ఒక్కో ఇంటి లో ఇద్దరు ముగ్గురు ఉన్నారని మాకు ఇల్లు కట్టుకోని తల దాచుకోవడానికి నివేశ స్థలాలు లేక ఆ ఉన్న ఇంటిలోనే ఉంటూ నానా కష్టాలు పడుతున్నామని ఆమె ఎదుట తమ గోడును వెలిబుచ్చారు. గ్రామంలో సుమారుగా నాలుగు ఎకరాల గ్రామ కంట భూమి ఉందని అందులో ఇళ్ళు కట్టుకుందామంటే గ్రామంలో డబ్బు, అధికారం, అంగబలం కలిగిన వాళ్లు ఆ స్థలాన్ని ఆక్రమించి , మమల్ని ఆ స్థలంలోకి రానివ్వకుండా, మీకు ఇక్కడ స్థలం లేదు.. మీకు దిక్కున చోట చెప్పుకోమని అంటున్నారని ఆమె ఎదుట వాపోయారు. గ్రామ కంఠ స్థలం చుట్టూ కంచె వేసి ఆక్రమించారని తెలిపారు. దీంతో గ్రామంలో ఇల్లు కట్టుకోవడానికి సెంటు స్థలం లేకుండా పోయిందన్నారు. ఇళ్ళు లేని కుటుంబాల వారు ఉన్న ఇంట్లో ఇరుక్కుని తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతే కాకుండా చనిపోయిన వారిని దహన సంస్కారాలు చేయడానికి కూడా స్థలం లేకుండా చేశారని, గ్రామానికి చుట్టూ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి శవాన్ని పూడ్చడానికి కూడా స్థలం లేకుండా చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఉండే పశువులు మేయడానికి వదిలిన పశువుల మేత భూములను ఆక్రమించారు. దీంతో పశువులు మేతకు ఇబ్బంది పడుతున్నామని, అంతే కాకుండా పట్టా భూమిలోకి వెళ్ళేందుకు దారులు లేకుండా కంచెలు వేసి తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. గ్రామంలో సంబంధిత శాఖ అధికారులను పంపించి గ్రామంలో విచారణ జరిపి, ఆక్రమణకు గురైన గ్రామ కంఠ స్థలాన్ని ఆక్రమించుకున్న వారి నుంచి విడిపించి నివేశ స్థలాలు లేనివారికి స్థలాన్ని ఇప్పించి, స్మశానానికి స్థలాన్ని, పశువులు మేత, భూములను, దారులు కేటాయించే విధంగా చేస్తానని చెప్పినట్లు వారు తెలిపారు.

## భార్య చేతిలో యాసిడ్ దాడికి గురైన భర్త వడ్రా నాగార్జున మృతి

కొమరోలు మండలం బాదినేని పల్లి గ్రామానికి చెందిన వడ్ర నాగార్జున దంపతులు.

గత చాలా కాలంగా కడప జిల్లా రాజంపేటలో నివాసం ఉంటున్న నాగార్జున దంపతులు.

భార్యాభర్తల మధ్య మనస్పర్ధల కారణంగా భర్త నాగర్జున పై యాసిడ్ దాడి చేసిన భార్య.

గత నెల రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన నాగార్జున.

తమ కుటుంబానికి న్యాయం చేకూర్చాలంటూ గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కలిసిన బాధిత కుటుంబ సభ్యులు.

న్యాయం చేస్తానని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 7**

భార్య చేతిలో యాసిడ్ దాడి గురైన కొమరోలు మండలం బాధినేనిపల్లి గ్రామానికి చెందిన వడ్రా నాగార్జున తీవ్ర గాయాల గురై గత నెల రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాదినేని పల్లె గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఆ గ్రామానికి చెందిన వడ్రా నాగార్జున (30 )అదే గ్రామానికి చెందిన బంధువుల యువతీ ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. ఆ మేరకు వారు కడప జిల్లా రాజంపేటకు వెళ్లి అక్కడ నివాసం ఏర్పాటు చేసుకున్నారు .నాగార్జున ఒక హోటల్లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే భార్యాభర్తల మధ్య వచ్చిన మనస్పర్ధల కారణంగా భార్య నాగార్జున పై గత నెలలో యాసిడ్ దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన నాగార్జున రాజంపేట ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్యాధికారుల సమాచారం మేరకు రాజంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగార్జున ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగు కావడంతో ఆయనను కుటుంబ సభ్యులు నాగార్జునను స్వగ్రామమైన బాదినేని పల్లె గ్రామానికి తరలించారు. కొంతకాలం తర్వాత నాగార్జున ఆరోగ్య పరిస్థితి మళ్లీ క్షీణించడంతో ఆయనను ఇటీవల కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాగార్జున శుక్రవారం మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బాదినేని పల్లెకు తరలించి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు .కాగా తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ వడ్ర నాగార్జున తల్లిదండ్రులు, బంధువులు సోమవారం గిద్దలూరు వెళ్లి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి విన్నవించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే అశోక రెడ్డి తెలుగుదేశం పార్టీ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అంతేగాక వైద్యశాలలో నాగార్జున చికిత్స కోసం పెట్టిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదల చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేగాక వడ్ర నాగార్జున కుటుంబానికి బీసీ రుణ సదుపాయం కల్పించి ఆదుకుంటామని నాగార్జున మృతికి కారణమైన వారికి కఠిన శిక్షలు అమలు అయ్యే విధంగా తమ వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మాజీ ఎంపీటీసీ సభ్యులు , కొమరోలు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ,మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, టిడిపి నాయకులు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల నగరోత్సవం

ఆకట్టుకున్న కోలాటం





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 7**

గిద్దలూరు పట్టణం లోని పాత బద్వేలు రోడ్డులో సుందర శిల్పకళా శోభితంగా వెలసిన సీతారాముల సమేత లక్షణ ,ఆంజనేయ ,ఉత్సవమూర్తుల గ్రామోత్సవం సోమవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి సీతారాముల కల్యాణం వేదపండితుల మంత్రోచ్చారణలు , మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య కంనీయంగా నిర్వహించారు. సీతా రాముల ఎదురుకోలు, పాదపూజ, , జీలకర్ర బెల్లం తదితర క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మాంగళ్య ధారణ కార్యక్రమం గోవింద నామస్మరణల మధ్య నిర్వహించారు. అనంతరం తలంబ్రాలు కమణీయంగా సాగింది. కళ్యాణ మూర్తులను సోమవారం పట్టాభిషేకం నిర్వహించి. ఉత్సవమూర్తులను గ్రామోత్సవం మేళతాళాలు , భాజభజంత్రీల , తపాసుల మోతల మధ్య అలంకరించైనా వాహనం పై ఉంచి నిర్వహించారు. ఈసందర్భంగా దారి పొడవునా మహిళలు నిర్వహించిన కోలాటం, కులుకు భజన భక్తులను ఆకట్టుకున్నాయి.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07

విద్యుత్ తీగల మరమ్మత్తుల కారణం వలన ఇస్లాం పేట, గుంటూరు రోడ్, కబేలాబజార్, పోస్ట్ ఆఫీస్ రోడ్ తదితర ప్రాంతాలలో మంగళవారం ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 12 గం వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఈఈ కె.వి. పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## అంకమ్మ తల్లికి వెండి జడ బహుకరణ



కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 7:

కందుకూరులోని ప్రసిద్ధ గ్రామదేవత అంకమ్మ తల్లికి భక్తులు రూ.1,70,000 విలువైన బంగారు తాపడ వెండి జడను సమర్పించారని ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్తీక్ తెలిపారు. దాంతో పాటు అమ్మవారి అర్చన కోసం 110 వెండి పుష్పాలను కూడా సమర్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఈవో రాంకుమార్, ఆలయ పునర్నిర్మాణ కమిటి సభ్యులు మంచిరాజు మురళి, గాండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హైవే కాంట్రాక్టర్ గ్రామాలకు రోడ్లు వేయాలని వినతి





కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 7

నేషనల్ హైవే వారు హైవే రోడ్ నుండి గ్రామాల్లోకి వెళ్ళే రోడ్లు అన్ని గ్రామాలకు వేశారు కొండాపురం, చెర్లోపాలెం గ్రామాలకు వెళ్ళే దారి లో రోడ్ వెయ్యలేదు రోడ్డు వేయాలని ఆయా గ్రామస్తులు అధికారులను కోరారు. రోడ్ సైడ్ గోతులు సొరంగాలు ఉన్నాయి గ్రామాల్లోకి వెళ్ళే స్కూల్ బస్ లు మోటార్ సైకిల్ లు స్లిప్ అయ్యి గోతులలో పడిపోతున్నారు అని అన్నారు. ఈ మధ్య కాలం లో రెండు సార్లు ప్రమాదాలు జరిగాయి హైవే అధికారుల దృష్టి కి అనేక సార్లు తీసుకెళ్లిన కూడా వారు పట్టించుకోవడం లేదు అని అన్నారు. కావున కొండాపురం గ్రామస్థులు సోమవారం సబ్ కలెక్టర్ ఆఫీసు లో అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమం లో సంగా మాధవ యాదవ్, సంగా నరసింహారావు, మొక్కా మహేష్, నక్కా మురళి,సంగా వాసు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పిఎస్ బాబు ను సన్మానించిన నొస్సం నాగేంద్ర చారి

పామూరు, పెన్ పవర్, ఏప్రిల్7

విశ్వబ్రాహ్మణ సంఘం ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పీఎస్ బాబు (పులివర్తి సాయిబాబా) ప్రకాశం జిల్లా పర్యటన నిమిత్తం పామూరు విచ్చేసిన సందర్భంగా స్థానిక శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నొస్సం నాగేంద్ర చారి అధ్యక్షతన, పామూరు విశ్వబ్రాహ్మణ సోదరులతో కలిసి ఆయనతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా అధ్యక్షునికి తెలపడం జరిగింది. అనంతరం ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పిఎస్ బాబును స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. రావూరి లక్ష్మయ్య, కొండూరు విశ్వసేన్, కీనల శ్రీనివాసులు ఆచారి, వినుకొండ రామాచారి, పెరమణ విజయ్ కుమార్ ఆచారి, పెనుమర్తి ప్రసాద్ ఆచారి, నెల్లూరు రఘు ఆచారి, శేఖర్ ఆచారి, మల్లికార్జున చారి, పెరమన బాల బ్రహ్మాచారి, పోలిచర్ల బాల బ్రహ్మాచారి, నొస్సం సుఖేష్ ఆచారి, మంగంపేట ప్రసాద్ ఆచారి విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.



# లాభాపేక్షతో రాజకీయాలు చేయవద్దు

**సేవా దృక్పథంతో ప్రజలకు సేవ చేద్దాం**
**పది కాలాలపాటు రాజకీయాలలో నిలుద్దాం**
**అధికారంలో ఉన్నామని అక్రమాలు చేయవద్దు**
**మీరు తప్పులు చేయవద్దు**
**నా చేత చేయించవద్దు**
**స్థానిక సంస్థల్లో భారీ విజయాలు నమోదు చేద్దాం**
**కుటుంబ సాధికారక సారధుల సమావేశంలో**
**పార్టీ శ్రేణులకు సూచించిన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**







పామూరు, పెన్ పవర్,ఏప్రిల్7

పామూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కుటుంబ సాధికారిక సారధుల సమావేశం టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు... ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నర సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని, రాష్ట్ర నాయకత్వం సూచించిన ప్రతి పని సక్రమంగా నిర్వహిస్తూ ముందుకు పోవాలని ఆయన సూచించారు. 2019 ఎన్నికల్లో 23 సీట్లు మాత్రమే గెలిచిన టిడిపి 2024లో భారీ విజయం నమోదు చేసింది అంటే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కార్యకర్తలు, నాయకులు ఏ విధంగా కృషి చేసి ఉంటారో మీరందరూ ఒకసారి గమనించాలని ఆయన అన్నారు... కుటుంబ సాధికారక సారధులు ఎంపికలో పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్త కష్టాలను తీర్చేందుకు సిద్ధంగా ఉన్న నాయకులను, ముఖ్యంగా అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు... సేవా దృక్పథంతో మాత్రమే రాజకీయాలు చేయాలని సూచించారు.. మన అధికారంలో ఉన్నామని ఇతరుల భూములు ఇతరుల ఆస్తులు ఆక్రమించడం ఆన్లైన్ చేపించడం లాంటి అక్రమ కార్యక్రమాలు నిర్వహిస్తే ఫలితాలు తప్పకుండా అనుభవిస్తామని అన్నారు.. ముఖ్యంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ పామూరు మండలంలో బాగా నిర్వహించారని, మరియు రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపనకు భారీ స్థాయిలో పామూరు నుంచి టిడిపి శ్రేణులు హాజరై విజయవంతం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. కొందరు సభ విజయవంతం కాకూడదని లోలోపల కృషి చేశారని అన్నారు.. నేను పోరాటం చేస్తుంది ఈ ప్రాంత ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో మాత్రమేనని నేనేదో లబ్ధి పొందాలని కాదు అనేది మీరందరూ గుర్తించాలని ఆయన అన్నారు.. సభ విజయవంతం కాకపోతే నష్టపోయేది కూడా మనమే అనేది ఎందుకు గ్రహించడం లేదో అని వారిని సుతిమెత్తంగా హెచ్చరించారు.. సభ్యత్వ నమోదు కార్డులు పూర్తిస్థాయిలో పంపిణీ కాలేదని తనకు సమాచారం వచ్చినట్లు అన్నారు.. వెంటనే సభ్యత నమోదు కార్డులు సంబంధిత వ్యక్తులకి చేరవేయాలని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బొల్లా నరసింహారావు, చుంచు కొండయ్య, సయ్యద్ అమీర్ బాబు, మెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, తడికమల్ల సుబ్బారావు, పాలపర్తి వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాసులు, ఏల్చూరి బాలకొండలరావ్, సోమిశెట్టి వేణుగోపాలరావు, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రవణమ్మ, జగదాభి రవణమ్మ, షేక్ నూర్జహాన్, సరాబు చంద్ర, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ యుగంలో సైతం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందే

**- రైతులు, రైతు కూలీలు లక్ష్య సాధన కోసం సమిష్టిగా పని చేయాలి**

**- ఏకేయూ లో జరిగిన సమావేశంలో వక్తల ప్రసంగం**





బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఏప్రిల్ 7:

ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా జీవం ఉన్న ప్రతి జీవికి నిరంతరంగా పట్టెడన్నం అందించేందు కోసం నేటి కంప్యూటర్ యుగంలో సైతం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత సామాజిక సమరసత వేదిక కన్వీనర్ శ్యాం ప్రసాద్ అన్నారు. సోమవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సమావేశపు హాలులో జరిగిన " వ్యవసాయం అభివృద్ధి కొరకు రైతులు, రైతు కూలీల సమైక్యత లోగల ఆవశ్యకత" అనే అంశం పై జరిగిన సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు.. ఈ కార్యక్రమానికి బి.వి.ఎస్. పి.ఎం.డిగ్రీ కళాశాల అధినేత బి.సూర్య నారాయణ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయినటువంటి రైతే రాజు అని, అయితే రైతుకు గిట్టుబాటు ధర లేని కారణంగా,చీడ పీడల కారణంగా ఫలసాయం తగ్గడం వల్ల ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. ప్రధాన వక్త శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం పట్ల రైతుల్లో చైతన్యం తీసుకొని రావాలని, అదే సమయంలో పశు పోషణ, పశు సంపదను వృద్ధి చేసుకుంటూ గేదెలను, గోమాతలను పెంచుతూ సేంద్రీయ వ్యవసాయాన్ని చేపట్టడం ద్వారా గణనీయ మైన వ్యవసాయ ఉత్పత్తులను పొందడం టోబాటుగా ఆరోగ్య వంతమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందవచ్చునని అన్నారు. దేశంలో ఆహార ధాన్యాలకు ఎటువంటి కొరత లేకుండా ఆహార భాండాగారంగా భారతావని విరాజిల్లెందుకు అటు రైతులు,ఇటు రైతు కూలీలు సమిష్టిగా పని చేస్తూ, నిర్దేశించుకున్న వ్యవసాయ ఉత్పత్తులను పొందడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. మరో వక్త, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికముక్కు. సుబ్బయ్య మాట్లాడుతూ మారిన కాలానికి అనుగుణంగా వ్యక్తుల ఆలోచనలు, అభిప్రాయాలలో సైతం మార్పులు రావాలని, రైతు సోదరులు రైతు కూలీలతో స్నేహ పూర్వకంగా కలిసి, మెలసి ఉంటూ గణనీయమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందడం తోబాటుగా ఆశించిన మేరకు ఫల సాయాన్ని కూడా పొంద వచ్చునని అన్నారు. నేటి కాలంలో కుటుంబ వ్యవస్థలో సమూలమైన మార్పులు రావడంతో భూస్వామ్య వ్యవస్థ తగ్గి పోవడం, పెద్ద రైతులు సైతం వ్యవసాయం పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించక పోవడం వల్ల చిన్న,సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కనిగిరి ప్రాంతంలో వ్యవసాయానికి ఆమోద యోగ్యమైన భూములు ఉన్నపటికీ సాగునీటి కొరత కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎక్కువ భాగం మెట్ట పైర్లను మాత్రమే సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ నిడమానూరి. కళ్యాణ చక్రవర్తి, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తోబాటు బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,07,953/-

చంద్రశేఖరపురం పెన్ పవర్ ఏప్రిల్ 7

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామం లో వెలిసియున్న పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నకు ఆదివారం భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ.1,07,953/- ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయము రూ.38,730/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయము రూ.22,830/- , శాశ్వత అన్నదానం విరాళముల ద్వారా ఆదాయము రూ.35,876/- పంచామృత అభిషేకమునకు విరాళముల ద్వారా ఆదాయము 5,516/-ఇతర విరాళంలో ద్వారా ఆదాయము 5,001/- రూపాయలు వచ్చినట్లు తెలిపారు.

# పశు సంరక్షణ పై జాగ్రత్తలు అవసరం - జిల్లా కలెక్టర్

కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 07

వేసవిలో పశువులకు ఎలాంటి నష్టమూ జరగకుండా వాటి పోషకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. పశుగ్రాసము, షెడ్డుల నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ దిశగా అవగాహన కల్పించేలా పశు సంవర్ధక శాఖ ప్రచురించిన ప్రత్యేక పోస్టర్లను సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, జిల్లా పశుసంవర్ధక అధికారి కె.బేబీ రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

## గదులను మరమ్మత్తులు చేయించిన కోనయ్య వారసులు





లింగసముద్రం పెన్ పవర్, ఏప్రిల్ 7:

ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే దాతల సహకారం ఎంతో అవసరమని రిటైర్డ్ ప్రిన్సిపాల్,పాఠశాల పూర్వ విద్యార్థి కొట్టే వెంకటాచార్యులు అన్నారు. సోమవారం స్థానిక కమిసెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీ.శే. పిడుగు కోనయ్య - కోనమ్మ 1966 సంవత్సరంలో పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో వారి ముని మనవళ్లు పిడుగు రాజా,రంగారావు, నాగరాజునాయుడు, అనిల్ కుమార్ లు ప్రధానోపాధ్యాయులు మాధవరావు,ఉపాధ్యాయులు తరగతు గదులు గురించి వివరించడంతో వెంటనే స్పందించిన వారు తరగతి గదులను మరమ్మత్తులు చేయించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపట్టడం జరిగింది.తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటాచార్యులు మాట్లాడుతూ జంగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన తాను ఇదే పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకొని ప్రిన్సిపల్ గా రిటైర్డ్ అయ్యానని చెప్పారు. విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని పెట్టుకొని చదివినప్పుడే వారు అనుకున్న స్థాయికి ఎదుగుతారని సూచించారు. పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పిడుగు కోనయ్య కోనమ్మ 1966లో నిర్మించిన రూములు తిరిగి మరమ్మతులు చేయించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వారి ముని మనవళ్లు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. పూర్వీకులు నిర్మించిన తరగతి గదులు తిరిగి మరమ్మత్తులు చేయించి పాఠశాలకు అందించడం గర్వించదగ్గ విషయం అంతకముందు పూజా కార్యక్రమంతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 శివకుమార్,మొగిలిచర్ల ప్రధానోపాధ్యాయులు కె. సూర్య ప్రకాశరావు,పిడుగు కోనయ్య మనవడు పిడుగు ఓబులు,కొట్టే నారాయణ, కొట్టే బాలాజీ రావు,కొట్టే ఓజ్జలయ్య,మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, పాఠశాల కమిటీ చైర్మన్ దగ్గు రవి,ఉపాధ్యాయులు,పిడుగు కోనయ్య కుటుంబ సభ్యులు,గ్రామస్తులు విద్యార్థులు, పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## అయ్యవారిపల్లె అగ్ని బాధితునికి 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన నల్లగుంట్ల సర్పంచ్ గుడిపాటి ప్రదీప్



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 7**

కొమరోలు మండలం నల్లగుంట్ల పంచాయతీలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలి ఉన్న అబ్బూరి బాల నరసింహులు కుటుంబానికి నల్లగుంట సర్పంచ్ గుడిపాటి ప్రదీప్, వైసీపీ నాయకులు గుడిపాటి ప్రసాద్ 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అగ్ని ప్రమాదంలో అబ్బూరి బాల నరసింహులు చెందిన పూరి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఆ ప్రమాదంలో ఇంటిలోని బంగారు వెండి నగలతో పాటు బియ్యం బస్తాలు, వంట సామాగ్రి, దుస్తులు, నరసింహులు చెందిన విద్యార్హత సర్టిఫికెట్లు ,ఎల్ఐసి బాండ్లు సర్వస్వం అగ్నికి ఆహుతి అయ్యాయి. దీనితో అబ్బూరి బాల నరసింహులు కుటుంబం కట్టుబట్టలతో మిగిలి ఉన్నది. అబ్బూరి బాల నరసింహులు కష్టాలను, ఆవేదనను అర్థం చేసుకున్న నల్లగుంట్ల సర్పంచ్ గుడిపాటి ప్రదీప్, వైసిపి నాయకులు గుడిపాటి ప్రసాద్ తదితరులు సోమవారం సాయంత్రం అయ్యవారిపల్లి గ్రామానికి వెళ్లి అబ్బూరి నరసింహులు కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీనితో బాల నరసింహులు కుటుంబం వారి ధన్యవాదాలు తెలిపింది. వైసీపీ పార్టీ తరఫున, తమ వంతుగా మరికొంత సహాయాన్ని అందజేసేందుకు కృషి చేస్తామని ప్రదీప్ ప్రసాద్ బాల నరసింహులు హామీ ఇచ్చారు.

## యద్దనపాడు నూతన ఎస్ఐగా టి శివరామకృష్ణ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 7 :**

చిలకలూరిపేట : యద్దనపాడు మండలం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా టి శివరామకృష్ణ సోమవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ వి బాలకృష్ణ బదీలీపై ఏప్రిల్ 4వ తేదీన జిల్లాకేంద్రం నరసరావుపేట ఎస్‌బికు వెళ్లారు. ప్రస్తుతం చిలకలూరిపేట పట్టణంలోని అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న టి శివరామకృష్ణ సోమవారం ఉదయం యద్దనపాడు ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది పుష్పగుచ్ఛాలను ఇచ్చి స్వాగతించారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 7:**

బాపట్ల లో నెహ్రూ యువ కేంద్రం,దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మరియు రోజ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత ఆరోగ్య మెడికల్ క్యాంపు రాజీవ్ గాంధీ కాలనీ యానాదులు వేస్ట్ పిక్చర్స్ ప్రాంతంలో నిర్వహించడం జరిగినది. వీరి ఆరోగ్య రీత్యా వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమం తో పాటుగా ఉచిత మెడికల్ క్యాంపు కూడా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్ బి మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ టీవీ లక్షణాలు జలుబు దగ్గు పసుపు రంగుతో కూడిన కాళీ పడటం బరువు తగ్గటం వంటి లక్షణాలు కనిపించడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రిలో పరీక్ష చేయించుకుని ఎక్స్రే ద్వారా వ్యాధిని నిర్ధారించుకుని సకాలం లో మందులు వాడటం వలన వ్యాధి నుండి త్వరిత గట్టిన ఉపసమానం కలుగుతుందని చెప్పినారురాజీవ్ గాంధీ కాలనీ డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ తిన్నావా. %ఔ%వ్యాధి అంటువ్యాధి కావున పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతులు మాలు అడ్డు పెట్టుకోవాలని సకాలంలో మందులు వాడటం వల్ల తగ్గడం వ్యాధి అయితే కాదని చెప్పినారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత మాట్లాడుతూ టీబీ అంటువ్యాధికానుక టీవీ వచ్చిన వ్యక్తి వ్యాధినిరోధక శక్తి లేకపోవటం వలన ఈ వ్యాధి వ్యాపిస్తుందని సమయానుకూలంగా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వలన పరిసరాలు సుచిగా శుభ్రంగా ఉండటం వేడిగా ఉన్న ఆహారం భుజించటం ద్వారా మందులు వైద్యుని సలహా మేర వాడటం వలన ఈ వ్యాధి పూర్తిగా అరికట్టవచ్చని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మరియు ఎస్పీ మహమ్మద్ సాదిక్, డాక్టర్ కళ్యాణ్, నల్లమోతు శ్యామ్యూల్ జాన్సన్, గూదె రాజారావు, సిహెచ్ ప్రఫుల్ల, డి కార్తీక్, డి ధనుంజయ్, పి ప్రసాద్, శ్రీలత మరియు రాజీవ్ గాంధీ కాలనీవాసులు పాల్గొనడం జరిగినది.




# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ - పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాబ్‌మేళా - ఎంపికైన 32 మందికి నియామక పత్రాల అందజేత







**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఏప్రిల్ 07**

తమ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగి పది మందికి ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ అన్నారు. వృత్తి నైపుణ్యం పెంచుకుని స్వయం ఉపాధివైపు యువతను తీసుకువెళ్లాలన్న లక్ష్యంతో ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన పి.వి.ఎన్.ఆర్ ప్రైవేట్ గ్రూప్ వారి సౌజన్యంతో మార్చి16న యర్రగొండపాలెంలో నిరుద్యోగ యువతకై నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరై వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన 32 మందికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతను ఉపాధి వైపు నడిపించేందుకు ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా తిరుపతిలోని గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ కంపెనీకి 5 మంది, వైజాగ్ లోని లింగువా ఫ్రాంకా సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ కంపెనీకి 10 మంది, హైదరాబాద్ లోని జొమాటో వేర్ హౌస్ కంపెనీకి 17 మందికి అన్ని ఉచిత సదుపాయాలతో నెలకు రూ.15000 నుండి రూ. 20,000 కనీస వేతనంతో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన



వారు జీతం ఎంత వస్తుందనే అంశంపైన డిసిషన్ ఉండకూడదని, మొదట చిన్న ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యోగం రావడమే ముఖ్యం కాదని అందులో రాణించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏది లేదని, యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు. మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమమని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగతావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయపడ్డారు. చదువుకున్న యువత మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ పడాలని, సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికి అధిక శాలరీ ఆఫర్ చేసేందుకు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం చేయాలనే తాపత్రయం ఉంటుంది కానీ ఏ ఉద్యోగం చేయాలని ఎవరు నమ్మాలో తెలియక చాలామంది మోసపోతుంటారని, ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పితే నమ్మవద్దని సూచించారు. ఈ జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, పివిఎన్ఆర్ ప్రైవేట్ గ్రూప్ సీఈఓ పి. గోపీచంద్, సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు.

# నూతన వైసిపి మండల పార్టీ అధ్యక్షునిగా మల్లికార్జున రెడ్డి బాధ్యతలు స్వీకరణ

### మల్లికార్జున రెడ్డిని అభినందించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు










**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 7**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వైసిపి కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో సోమవారం వైసీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక చెరువు కట్ట వద్ద నుంచి ఆర్ఎంఎస్ కళ్యాణ మండపం వరకు వైసిపి నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎంపిక చేసిన ఉప్పలపాడు గ్రామానికి చెందిన పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి ని సన్మానించి మండల పార్టీ బాధ్యతలను అప్పగించారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేశారన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అయితే చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలను ఇచ్చి, మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి గెలిచారన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రశ్నించే వారిని భయపెట్టాలని చూస్తున్నారన్నారు. జగనన్న 2 లో ప్రజలను, కార్యకర్తలను రెండు కళ్ళుగా చేసుకుని ప్రతి ఒక్కరికి సమన్యాయం చేస్తారన్నారు. పార్టీ మండల నూతన అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి సారథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు విజయం చేకూర్చాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ జమిలీ ఎన్నికలు వచ్చినా, లేదా 2029 ఎన్నికలలో నైనా వైసిపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. పార్టీ మండల నూతన అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక నాయకులు, కార్యకర్తల సలహాలను తీసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దుగ్గి రెడ్డి జయ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి కనిగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, భువనగిరి వెంకటయ్య, షేక్ బుజ్జి, మేకల బాలు, మితికేల గురవయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సిహెచ్ రాధాకృష్ణారెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, పులి రామచంద్రారెడ్డి, మాల్యాద్రి రెడ్డి, పటాన్ మహబూబ్, చల్ల రాఘవులు, షేక్ గౌస్, షేక్ రజాక్, ఎం పెద్దన్న, సిద్ధమూర్తి మల్లికార్జున రెడ్డి, దుగ్గిరెడ్డి రమణారెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసులు, అంబాల శేఖర్ రెడ్డి, పులిమి ఆదినారాయణ, వాడ లక్ష్మిరెడ్డి, పాలుగుళ్ళ నాగిరెడ్డి, డబల్ రెడ్డి, తోట అశోక్, మొరం మొరార్జీ, టైగర్, ఆదినారాయణ రెడ్డి, తమ్మినేని సుజాత, అంబాల సుబ్బారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, ఒమేగా రామిరెడ్డి లు పాల్గొన్నారు.

## ఏపీఓ గా బాధ్యతలు స్వీకరించిన వి చెంచయ్య



**కావలి రూరల్ – పెన్ పవర్ ఏప్రిల్ 7**
కావలి మండలం ఏపీఓ సోమవారం వి. చెంచయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ తాను గతంలో కొండాపురం, వింజమూరు, మండలాల్లో ఏపీఓ గా పనిచేసినట్లు తెలిపారు. ఈరోజు వింజమూరు మండలం నుండి బదిలీపై కావలి మండలం ఏపీఓ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది అన్నారు. ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే పని లేని కాలంలో నిరుపేదలందరికీ పని కల్పించడం, జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు కచ్చితంగా పని కల్పించాలని ఉద్దేశంతో ఈ పథకం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా కావలి మండలంలో పనిచేసే కూలీలకు 15 రోజులకి వేతనాలు అందే విధంగా చర్యలు చేపడతానని అదేవిధంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పని జరిగే ప్రదేశంలో నీడ,నీరు, ప్రథమ చికిత్స,అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## ఘనంగా కుచల కుమారి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం







**కావలి రూరల్– పెన్ పవర్ ఏప్రిల్ 7**
కావలి మండలం టిసి పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుచల కుమారి పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఒట్టూరు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కుచల కుమారి సుదీర్ఘకాలములో విద్యాశాఖ లో అందించిన సేవలను గూర్చి కొనియాడారు. ఈ సమావేశాన్ని ఒట్టూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయని భువనేశ్వరి ఆధ్వర్యంలో, వారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ కుచల కుమారి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. టిసి పాలెం పాఠశాల సహ ఉపాధ్యాయుని పద్మ మాట్లాడుతూ కుచల కుమారి పదవీ విరమణ వార్త బాధగా ఉందని వారి సేవలను గుర్తు చేస్తూ భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతరం అయ్యారు. ఈ నెలలో పదవీ విరమణ చేయుచున్న కుచల కుమారి ని శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు అందించారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్య, అష్టైశ్వర్య, సుఖసంతోషాలతో, తులతూగుతూ భావి జీవితాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపాలని పలువురు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. సుచి, రుచి, శుభ్రత తో కూడిన భోజనాన్ని ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయిని భువనేశ్వరి, వారి సిబ్బందిని పలువురు కొనియాడారు.

## గ్రంధి జీవితం కావలి కి అంకితం

### ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**కావలి పెన్ పవర్ – ఏప్రిల్ 7**
తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మాజీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ ఏఎంసి చైర్మన్ గ్రంధి యానాది శెట్టి తన జీవితాన్ని కావలి కి అంకితం చేశారని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లాడారు. యానాశెట్టి దాదాపు 30 సంవత్సరాల పాటు తన రాజకీయ జీవితాన్ని కావలికి అంకితం చేసి, కావలి పట్టణాన్ని అభివృద్ధి పరచడంలో కీలక పాత్రను పోషించాడని తెలిపారు. పేదవాడిని అక్కున చేర్చుకొని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యక్తి యానాది శెట్టి అని, వారు అకాల మరణం కావలి ప్రజలని, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కావలికి ఎనలేని సేవలు చేసినటువంటి మహోన్నత వ్యక్తిని కావలి ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకొని స్మరించుకునే విధంగా కావలి నడి బొడ్డున వారి కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, వారిని చూసి అయినా ప్రజలు అటువంటి భావాలను పునికిపుచ్చుకొని, మనం కూడా జీవితంలో ప్రజలకు కొంత సేవ చేయాలని, ఒక సంకల్పానికి వచ్చే విధంగా, ఆదర్శంగా ఉండే విధంగా కాంశ్య విగ్రహాన్ని తన ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 8వ తేదీన సాయంత్రం 3.30 గంటలకు రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కలిసి ఈ కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రంధి అభిమానులు, ఆయన శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు, అన్ని పార్టీల శ్రేణులు ఈ విగ్రహావిష్కరణకు విచ్చేయాలని, వారి ఆత్మకు శాంతి చేకూరే విధంగా వారు చేసినటువంటి సేవలను కొనియాడే విధంగా అందరం కలిసి ఈ కాంశ్య విగ్రహాన్ని ప్రారంభిద్దామని తెలిపారు. గ్రంధి అభిమానులు అన్ని పార్టీల్లో ఉన్నారని, అందరికీ సేవ చేసినటువంటి వ్యక్తి కాబట్టి పార్టీలకు అతీతంగా అందరూ కూడా కలిసి రావాలని ఎమ్మెల్యే కోరారు.

## తల్లీ బిడ్డ సంరక్షణతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

### రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్యదినోత్సవం




**కావలి పెన్ పవర్– ఏప్రిల్ 7**
గర్భందాల్చినప్పటి నుండి సరైన జాగ్రత్తలు తీసుకుంటే, నవజాత శిశువుల మరణాల సంఖ్య తగ్గించవచ్చని ప్రముఖ ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ఏ నళినిపద్మ పేర్కొన్నారు. సోమవారం పాతవూరులోని శ్రీ లక్ష్మి కాలేజీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రోటరీ క్లబ్, జన విజ్ఞాన వేదికల సహకారంతో ప్రపంచ ఆరోగ్య దినాన్ని పురస్కరించుకొని ఆరోగ్య అవగాహనా సదస్సు నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ కె మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఐయంఏ అధ్యక్షులు డాక్టర్ కె సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ గోపి, రోటరీ క్లబ్ అధ్యక్షులు స్వర్ణలత, జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆరోగ్య సంరక్షణపై ప్రసంగించారు. పలువురు విద్యార్థులు తమ భావాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, రోటరీ క్లబ్ ప్రముఖులు ఏ రమేష్ రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, నల్లూరి రవికుమార్, జన విజ్ఞాన వేదిక సభ్యులు యస్కె ఖాదర్ బాషా, గాధిరెడ్డి మురలీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకి ఎంపిక

**కావలి పెన్ పవర్ –ఏప్రిల్ 7**
స్థానిక డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు సింగపూర్ కంపెనీ కి చెందిన ఆధారిత ప్రముఖ 2000 సొల్యూషన్స్ ఉద్యోగ ఎంపిక నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సి.ఎస్.ఈ భాగానికి చెందిన 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా మూడు రౌండ్ల ఎంపిక విధానంలో 5 గురు విద్యార్థులు మూడు రౌండ్లను ఎదుర్కొని 2.52 % ప్యాకేజీగా ఉద్యోగాలకు ఎంపిక అవ్వటం పట్ల డి.బి ఎస్.ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాల నందు 5 మంది సి.ఎస్.ఈ విభాగానికి చెందిన వారు 2.52% ప్యాకేజీ తో చెన్నైకి చెందిన ప్రముఖ 2000 సొల్యూషన్స్ కంపెనీలో ఉద్యోగాలు పొందటం గర్వించదగ్గ విషయమని ఇకముందు కూడా ప్రముఖ కంపెనీలను కళాశాలకు ఆహ్వానించి నూరు శాతం ఉద్యోగ కల్పనా ధ్యేయంగా పనిచేస్తామని ప్రతి విద్యార్థి ఉద్యోగులుగా బయటకి వెళ్లే విధంగా చూస్తామని ఆయన తెలియజేస్తూ ఉద్యోగులుగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి .వి రావు మాట్లాడుతూ మా కళాశాల నుండి 5 మంది విద్యార్థినిలు చెన్నైకి చెందిన 2000 సొల్యూషన్స్ కంపెనీలో నిర్వహించిన మూడు రౌండ్ల పోటీ పరీక్షలలో పాల్గొని విజేతలుగా నిలిచి ఉద్యోగాలు పొందటం సంతోషించదగిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ జి.సురేష్ , కళాశాల ఏవో జీ.రమేష్ బాబు, సి.ఎస్.ఈ విభాగ అధిపతి, ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం






**కావలి పెన్ పవర్– ఏప్రిల్ 7**
వేసవికాలంలో వడదెబ్బ తగులకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో, ఆద్వి ఫౌండేషన్ వారి సహకారంతో మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. ప్రముఖ వస్త్రవ్యాపారవేత్త మద్దుల నరసింహారావు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించగా, ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) యం కల్పన, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ వేసవిలో మంచినీటిని ఎక్కువగా సేవించాలని, కూల్ డ్రింక్స్ కు బదులుగా మజ్జిగ, తాజా పండ్లరసాలు మాత్రమే త్రాగాలని, అత్యవసరమైతేనే ఎండలో బయటకు గొడుగు, టోపీ లేదా తువ్వాలు ధరించి రావాలని అన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, గత 6 సంవత్సరాలనుండి వేసవిలో కావలి బస్టాండ్ లో కావలి రెడ్ క్రాస్ వారు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారని, ఈ సంవత్సరం ఆద్వి ఫౌండేషన్ వారు కూడా సహకారం అందించడం అభినందనీయం అని అన్నారు. వేసవికాలంలో ప్రయాణికులు మరియు ఆర్టీసీ సిబ్బంది కొరకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా 50 లీటర్ల మజ్జిగ పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు జెనిగర్ల మనోహర్, ఆద్వి ఫౌండేషన్ అధ్యక్షులు బెజవాడ ప్రసన్నకుమార్, పి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

### పంచాయతీ కార్యదర్శులు, మహిళ పోలీసులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన ఎంపీడీవో.





**కావలి రూరల్– పెన్ పవర్– ఏప్రిల్ 7**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు మరియు మహిళ పోలీసులతో ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి యొక్క పౌరుడికి ఆధార్ కార్డు ఉండాలని ఇంటిలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ కార్డు తప్పనిసరిగా అవసరం కాబట్టి ప్రతి ఒక్కరికి ఆధార్ ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో ఆధార్ కార్డ్ లేని ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కల్పించే విధంగా ఈరోజు పంచాయతీ కార్యదర్శులకు మహిళ పోలీసులకి గైడ్ లెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. మీరు ఐసిడిఎస్, ఏఎన్ఎంలతో కోఆర్డినేట్ అయ్యి ఎక్కడ ఆధార్ కార్డు లేకుండా ఉన్నారో అక్కడ ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. డేట్ అఫ్ బర్త్ అవైల్ బులిటీ లేని వాళ్లకు చెప్పవలసింది ఎవరికైతే డేట్ అఫ్ బర్త్ ఉండి ఆధార్ కార్డు లేదు వాళ్ళకి కూడా ఈరోజు నుండి జరగబోతున్నటువంటి ప్రత్యేక క్యాంపుల ను సద్వినియోగం చేసుకోవచ్చని చెప్పారు .అంతేకాకుండా సర్వేలలో కూడా ప్రతి ఒక్కరు పాల్గొని 100% పూర్తి చేయవలసినదిగా తెలిపారు. ప్రతి సర్వే కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలని ఉద్దేశంతో ఈ సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . కాబట్టి ఈ సర్వేలపై గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించి వారు సర్వేలో పాల్గొనేటట్లు చూడాలని ఈ సర్వేలను 100% పూర్తి చేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మరియు మహిళ పోలీసులు పాల్గొన్నారు.

## చెరువు కట్ట గిరిజన కాలనీకి నీటి సరఫరా చేయాలి

### మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు.

**కావలి పెన్ పవర్– ఏప్రిల్ 7**
పట్టణం లోని 36 వ వార్డు చెరువు కట్ట గిరిజన కాలనీ ప్రజలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నీటి సరఫరా చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ చెరువు కట్ట గిరిజన కాలనీలో 100 కుటుంబాలకు పైబడి పేదలు నివాసం ఉంటున్నారని వీరందరూ నిత్యం పాచి పనులు, బేల్దారి పనులు, చేతివృత్తులు చేసుకొని జీవించే నిరుపేదలని ఈ కాలనీకి మునిసిపల్ వాటర్ ఇప్పటి వరకు సరఫరా లేదని చేతి పంపులు, నాలుగు – ఐదు రోజులకు ఒకసారి తోలుతున్న ట్యాంకర్ల పై ఆధార పడాల్సిన పరిస్థితి ఉందని త్రాగునీరు లేక సంవత్సరాల తరబడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల నెల రోజుల క్రితం సమ్మర్ స్టోరేజీ నీళ్లను ఆ కాలనీకి ఇచ్చేందుకు లక్షల రూపాయలు వెచ్చించి పైపులైను తోపాటు కొళాయిలు బిగించారని సమ్మర్ స్టోరేజీ నీళ్లు వస్తే సమస్య తీరుతుందని ఆ కాలనీ ప్రజలు సంతోషపడ్డారని కానీ ఆ పైపుల ద్వారా నీటి సరఫరా జరగటం లేదని అదేమని అడిగితే ఆ కాలనీ ఎత్తుగా ఉన్నందున నీళ్లు ఎక్కడం లేదని మునిసిపల్ అధికారులు చెబుతున్నారని ఇది చాలా అన్యాయం అని లక్షల రూపాయలు ఖర్చు చేసి పైపులైన్లు వేస్తే నీళ్లు ఎక్కకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు. వేసిన పైపులైను ద్వారా నీళ్లు రాక ట్యాంకర్లు ఐదు – ఆరు రోజులకు ఒకసారి నామమాత్రంగా నీళ్లు పోస్తుడడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. కమిషనర్ వెంటనే జోక్యం కల్పించుకొని ఈ కాలనీకి పూర్తిగా నీటి సరఫరా జరిగేటట్లు చూడాలని ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని పేదలు నివసించే అటువంటి ప్రాంతాలలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని నీటి ఇబ్బందులు ఏర్పడితే ఎక్కడికక్కడ ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై. కృష్ణమోహన్, మేడ వెంకటేశ్వర్లు మహిళా నాయకులు టి. అరుణ తోపాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## చలంచర్ల గ్రామంలో ఎన్సీడీసీడి సర్వే చేపట్టిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గిరిధర్ భాను మహేష్

**కావలి రూరల్ – పెన్ పవర్ ఏప్రిల్ 7**
కావలి రూరల్ మండల పరిధిలోని చలంచర్ల గ్రామంలో సోమవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గిరిధర్ భాను మహేష్ ఆధ్వర్యంలో ఎన్సీడీసీడి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్సీడీసీడి సర్వేను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ ఎన్సీడీసీడి సర్వే లో నాన్ కమ్యూనికేబుల్ డిజిట్స్ గురించి చేస్తారని ఈ నాన్



కమ్యూనికేబుల్ డిజిట్స్ అంటే ముఖ్యంగా క్యాన్సర్, డయాబెటిస్,హైపర్ టెన్షన్, ఉన్నయా లేవా అని పరీక్షించి ఉంటే యాప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే అనేది 18 సంవత్సరాలు పైబడిన వారికే నిర్వహిస్తున్నామని అన్నారు. ఇది గత రెండు నెలల నుండి నిర్వహిస్తున్నామని ఈ సర్వే మొత్తం పూర్తయిన తర్వాత వారికి కార్డ్స్ తో పాటు మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రావణి ఆశ వర్కర్ కామేశ్వరి కమల తదితరులు పాల్గొన్నారు.

# కమలదళంలో కోల్డ్ వార్



**హైదరాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** "రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు.. ఆయన హిందూ ధర్మానికి ఆదర్శం. సర్వం హిందూ ధర్మం కావాలన్నదే రాజాసింగ్ లక్ష్యం". ఈ మాటలు అన్నది మరెవరో కాదు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. సడెన్‌గా బండి అంతలా రాజాసింగ్‌ను ఎందుకు పొగడాల్సి వచ్చింది? హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు.. శ్రీరామనవమి శోభాయాత్రకు ముందు.. రాజాసింగ్‌ను బండి సంజయ్ ఎందుకు ఆకాశానికి ఎత్తారు? ఏదైనా వ్యూహం దాగుందా? మరెవరిపైనైనా మైండ్ గేమ్ ఆడారా? అనే చర్చ నడుస్తోంది. ఈమధ్య గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రెచ్చిపోతున్నారు. కిషన్‌రెడ్డి టార్గెట్‌గా తూటాల్లాంటి మాటలు వదులుతున్నారు. బీజేపీ పెద్ద లీడర్ ఓ మేకప్‌మేన్ అని.. అతని టేబుల్ సాఫ్ చేసే వాళ్లకే పదవులు ఇస్తున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. గౌతమ్‌రావును ఎమ్మెల్సీ కేండిడేట్‌గా ఎంపిక చేయడంపై రాజాసింగ్ కస్సుమన్నారు. అన్నిపదవులు మీవాళ్లకేనా? బీజేపీలో సీనియర్లు, కార్యకర్తలు లేరా? అంటూ కిషన్‌రెడ్డిపై డైరెక్ట్ అటాక్ చేశారు. ఇక, స్టేట్ బీజేపీ అధ్యక్షుడి ఎంపికపైనా తరుచూ కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తుంటారు. ముఖ్యమంత్రులతో బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసే వారికి కాకుండా.. నిఖార్సైన కాషాయ లీడర్లకు, ప్రజల కోసం పోరాటం చేసే వారికే ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలంటూ రచ్చ రాజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టడం వెనుకా.. తమ పార్టీ పెద్దలే ఉన్నారని కూడా కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ఇలా రెగ్యులర్‌గా కమలం పార్టీలో కలకలం రేపే రాజాసింగ్‌కు బండి సంజయ్ లాంటి బిగ్ లీడర్ సరిలేరు నీకెవ్వరూ అనే రేంజ్‌లో కితాబు ఇవ్వడం బీజేపీలో ఆసక్తిగా మారింది.

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పాతబస్తీలో వేలాదిమందితో భారీ శోభయాత్ర చేపట్టారు రాజాసింగ్. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినా ఇవ్వకున్నా.. శోభయాత్ర విషయంలో తగ్గేదేలే అని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు టెన్షన్ పడుతున్నారు. పార్టీ తరఫున రాజాసింగ్‌కు ఎలాంటి సపోర్ట్ లేకున్నా.. ఆయన తన సొంత ఇమేజ్‌తో పాతబస్తీలో మజ్లిస్ పార్టీ ముందు తొడగొట్టాలని చూస్తున్నారు. జై శ్రీరాం.. జై బీజేపీ.. జై యోగి.. జై మోదీ నినాదంతో రాజాసింగ్ ఓల్డ్ సిటీ హీరోగా నిలుస్తున్నారు. ఆయనలోని కరుడుగట్టిన హిందుత్వ భావాజాలం వల్లే.. రాజాసింగ్‌ను పార్టీ అధిష్టానం సైతం ఏమీ అనలేక పోతోంది. లేదంటేనా.. కిషన్‌రెడ్డి ఎప్పుడో తొక్కేసేవారని పార్టీ వర్గాలే అంటున్నాయి. గతంలో ముస్లింలపై ఓ కాంట్రవర్సీ కామెంట్ చేయగా.. ఆయన్ను పార్టీ నుంచి కొన్ని నెలలు సస్పెండ్ చేశారు. ఎన్నికల ముందు మళ్లీ కాషాయ టికెట్ ఇచ్చి.. పాతబస్తీలో బీజేపీకి రాజాసింగ్ మినహా మరెవరూ దిక్కులేరని చెప్పకనే చెప్పారు. అలా సోలోగా ఎదిగి.. బండి సంజయ్‌తో సో బెటర్ లీడర్ అనిపించుకునే స్థాయికి చేరారు రాజాసింగ్. బండి సంజయ్ కావాలనే రాజాసింగ్‌ను ప్రమోట్ చేస్తున్నారా? అనే డౌట్ కూడా లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో తీవ్ర వర్గపోరు నడుస్తోందనేది ఓపెన్ సీక్రెట్. కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు లాంటి వాళ్లు ఓ టీమ్ అంటారు. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, రాజాసింగ్ తదితరులు మరో వర్గంగా ముద్ర పడ్డారు. బండి సంజయ్ తరఫున రాజాసింగ్ గట్టిగా మాట్లాడుతుంటారు. అసలే ఫైర్ బ్రాండ్ లీడర్ కావడంతో ఆయన నోటికి కంట్రోల్ ఉండదు. కిషన్‌రెడ్డి మెతక లీడర్ అని.. ఆయన అధ్యక్షుడిగా ఉంటే తెలంగాణలో బీజేపీ బలపడే ఛాన్సే లేదని గతంలోనే రాజాసింగ్ రచ్చ చేశారు. తాజాగా, అధ్యక్ష మార్పు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజాసింగ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. బండి సంజయ్‌కు అనుకూలంగా స్టేట్‌మెంట్స్ పాస్ చేస్తున్నారు. అటు, కిషన్‌రెడ్డి మాత్రం ఈటల రాజేందర్‌కు కిరీటం కట్టబెట్టాలని గట్టిగా ట్రై చేస్తున్నారట. ఇలాంటి సందర్భంలో కిషన్‌రెడ్డిని రాజాసింగ్ కార్నర్ చేస్తుండటం.. రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు అంటూ బండి సంజయ్ అతన్ని పొగుడుతుండటంతో.. కాషాయ దళంలో కలకలం నెలకొంది.

# సిటీలో ఆగని డ్రగ్స్ దందా



**హైదరాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌కు ఏమాత్రం అడ్డుకట్ట పడడంలేదు. దాంతో.. డ్రగ్స్ చైన్ లింకులకు బ్రేకులు వేసే పనిలో పడ్డారు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు, పోలీసులు.. డ్రగ్స్ సప్లయ్ చైన్‌లో నైజీరియన్లు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించి.. వారికి చెక్ పెట్టారు. డ్రగ్స్ విక్రయం ద్వారా వచ్చిన డబ్బును విదేశాలకు హవాలా మార్గంలో పంపిస్తున్న గ్యాంగ్కు చెందిన ముగ్గురు నైజీరియన్లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.12.5 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు.. ఈ ముఠాపై గత మూడు నెలలకుపైగా నిఘా పెట్టినట్లు వెల్లడించారు. డ్రగ్స్ తీసుకున్నాక చెల్లింపులు జరుపుతున్నట్లు గుర్తించామని, వీటిని డెలివరీ చేసేందుకు అమ్మాయిలను ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు. టోలీచౌకి ప్రాంతంలో డ్రగ్స్ డెలివరీ చేసిన యువతిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా.. సంచలన విషయాలు వెలుగు చూశాయన్నారు.. డ్రగ్స్ ముఠా సభ్యులు ఆ యువతికి రూ.50,000 ఇచ్చినట్లు వెల్లడించారు. వారితోనే డైరక్ట్ డీల్ చేసి.. డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్నారు. ఈ డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయన్నారు. గత 5 సంవత్సరాలుగా డ్రగ్స్ ద్వారా నైజీరియాకు వెళ్లిన డబ్బుల వివరాలు సేకరించామని, భారత్‌తో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లై చేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ కావాలని కస్టమర్లు డబ్బులు చెల్లించే లావాదేవీల ద్వారా నిందితులను పట్టుకున్నామన్నారు. కస్టమర్లు డబ్బులు చెల్లించేందుకు 15 మంది యువతుల బ్యాంక్ ఖాతాలు ఇచ్చారని, అమెరికా యువతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గుర్తించామని శాండిల్య తెలిపారు. 5 సంవత్సరాల్లో డ్రగ్స్ కోసం భారత్, అమెరికా, నైజీరియన్ల మధ్య కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. అమెరికా నుంచి డబ్బులు నేరుగా నైజీరియాకు వెళ్లకుండా మొదట భారత్‌కు పంపిస్తారని, ఇక్కడి నుంచి హవాలా మార్గంలో నైజీరియాకు తీసుకెళ్తారని తెలిపారు. డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయని, మన దేశంలో చాలా తక్కువ తయారవుతున్నట్లు సందీప్ శాండిల్య వివరించారు దేశంలోనే తొలిసారి డ్రగ్స్ విక్రయాలు, డబ్బుల పంపిణీపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ రూపేష్ తెలిపారు. ఇండియాతో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారన్నారు. అయితే.. అమెరికా అధికారులకు చిక్కకుండా భారత్‌లోని అకౌంట్లకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులు ఇండియాకు డబ్బులు పంపి.. ఇక్కడి నుంచి నైజీరియాకి పేమెంట్లు చేస్తున్నట్లు గుర్తించామన్నారు

# అదిలాబాద్ ఎయిర్ పోర్టు అడుగులు

**అదిలాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్?లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో.. పౌరవిమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతో పాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు ఆయన క్లారిటీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, పలు పార్టీల నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 29 జనవరి, 2025 నాడు లేఖ రాశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరామని అన్నారు. దీనిపై వారు రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ నిన్న లేఖ రాశారని చెప్పుకొచ్చారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ప్రధాని నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని చెప్పారు. 'పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉంది. దీంతో ఆదిలాబాద్ తో పాటుగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల నుంచి.. విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసే విషయంలో చొరవ తీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై నేను 7 జూలై 2022, 15 ఫిబ్రవరి 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాశాం. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే నేను ప్రస్తావించాను.

అయినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 2021 అక్టోబర్ లో నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా నాటి సీఎంకి లేఖ రాశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కానీ ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. వారి నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని.. నేను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడుకి లేఖలు రాయడంతో పాటుగా వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశాను' అని చెప్పారు.

వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ఇస్తే.. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుంది. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుంది. గత నెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను నేను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించాం' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ %-% ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకంలో భాగంగా.. దాదాపు 620 రూట్లలో ఇప్పటికే హైదరాబాద్‌కు 60 రూట్స్ (10%) ఆపరేషన్‌లో ఉన్నాయి. వరంగల్, ఆదిలాబాద్‌లో కూడా విమానాశ్రయాల సేవలు ప్రారంభిస్తే తెలంగాణకు ఉడాన్ కింద మరికొన్ని రూట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రజల ప్రయాణంతో పాటుగా.. ఈ ప్రాంతంలో వాణిజ్యాభివృద్ధికి కూడా తోడ్పడనుంది' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దీన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా.. వివిధ కారణాలతో రక్షణ శాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు ఈ విమానాశ్రయాన్ని తిరిగి యాక్టివేట్ చేయడం రక్షణశాఖకు, పౌర సేవలకు ఎంతో ఉపయోగపడనుంది. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి పట్ల నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం. విమానాశ్రయాల ఏర్పాటు వల్ల మన వ్యవసాయ ఉత్పత్తులు.. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మార్గం సుగమం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆయా విమానాశ్రయాల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించడంతో పాటుగా సంపూర్ణ సహకారం అందిస్తే.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు వీలైనంత త్వరగా ప్రజలకు సేవలందిస్తాయి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## జగన్ నమ్మకం కలిగించలేకపోతున్నారా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ రాజకీయ పార్టీకైనా కూడా అధినాయకులే ప్రాణ వాయువుగా ఉంటారు. గతంలో అయితే పార్టీ సిద్ధాంతాల మీద పార్టీలు నడిచేవి. ఆ తరువాత కాలం నుంచి నాయకుల ఆకర్షణే పార్టీకి పెట్టుబడిగా మారుతోంది. మరీ ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలలో ఇదే రకమైన తీరు ఉంది. గెలిస్తే అధినాయకుడిని చూపించే గెలవాలి. ఓడినా అలాగే జరుగుతుంది. ఏపీలో చూస్తే పార్టీలు అనే కంటే వ్యక్తుల మీదనే రాజకీయం సాగుతోంది. చంద్రబాబు కావాలా జగన్ కావాలా అన్న దాని మీదనే ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే వైసీపీలో జగన్ అత్యంత ఆకర్షణ కలిగిన నాయకుడు. ఆయనను చూసే జనాలు ఓట్లు వేస్తారు. ఆ సంగతి తెలిసిందే. అయితే 2014లో లేని సమస్యలు వైసీపీకి 2024లో రావడం జరుగుతోంది. ఆనాడూ పార్టీ ఓటమి పాలు అయింది. కానీ అప్పుడు నూటికి తొంబై శాతం పైగా నాయకులు పార్టీని వెన్నంటి ఉన్నారు. కానీ ఇపుడు చూస్తే అలా కాదు అత్యధికులు పార్టీ గేటు దాటేస్తున్నారు. ఇలా ఎందువల్ల అంటే దానికి కారణాలు ఎవరికి వారుగా చెప్పుకున్నా వైసీపీ ఎన్నడూ లేనంతగా ఘోరంగా ఓటమి పాలు కావడం అన్నది కళ్ళ ముందు ఉంది. గడచిన పది నెలల కాలంలో పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలు అయితే తీసుకోలేదు అని అంటున్నారు. ఇక జగన్ జనంలోకి రాకపోవడం కూడా అతి పెద్ద మైనస్ గా మారుతోంది. జగన్ గతంలో అంటే 2014లో అయితే ఓటమి వెంటనే ప్రజలలోకి వచ్చేశారు. పర్యటనలు చేస్తూ అటు నాయకులకూ ఇటు క్యాడర్ కి హుషార్ తెచ్చేవారు. కానీ ఈసారి మాత్రం అలా జరగడం లేదు. ఆయన ఏ వ్యూహం ప్రకారం అలా చేస్తున్నారో తెలియడం లేదు కానీ పార్టీ చూస్తే స్తబ్దుగా ఉంది. దాంతో ఈ పార్టీలో ఉండలేక నేతలు ఎవరికి వారు జారుకుంటున్నారు. వైసీపీకి జనాదరణ లేదు అన్న ఆలోచనతో కూడా కొందరు చేస్తున్నారు. జగన్ ఈ విధంగానే ఉంటారని ఆయన బయటకు రారు అని భావించి కూడా మరికొందరు చేస్తున్నట్లుగా ఉంది.

ఇక క్యాడర్ లీడర్ ఉత్సాహం లేకపోగా ఎందుకొచ్చిన ఇబ్బంది అని కూడా వైసీపీ శిబిరం నుంచి పక్కకు తప్పుకుంటున్నట్లుగా ఉంది. అయితే ఏ పార్టీ అయినా జనంలోకి వెళ్ళాలి. బలం చూపించుకోవాలి. అపుడే నాయకులు అయినా మరెవరు అయినా పార్టీలో కొనసాగుతారు. భారీ ఓటమి తరువాత వైసీపీ పరిస్థితి ఏమిటి అన్నది ఎవరికీ తెలియదు. జగన్ అయితే తాము మళ్ళీ 2029లో అధికారంలోకి వస్తామని నిబ్బరంగా ఉన్నారు. ఆయనకు ఉన్న నిబ్బరం క్యాడర్ కి లీడర్ కి లేదు. దానిని వారిలో నింపాలీ అంటే జగన్ బయటకు రావాలి. ఆయన జనంలోకి వెళ్తే వారి నుంచి వచ్చే ప్రజా స్పదననను నాయకులు గమనిస్తారు. అపుడే వారు పార్టీలో ఉండేందుకు మొగ్గు చూపిస్తారు. అలా కాకుండా మనకు బలం ఉంది అని అధినాయకత్వం అనుకున్నా అది నాయకులకు చెప్పినా వారు దానిని ఎంత మేరకు పట్టించుకుంటారు అన్నదే చర్చగా ఉంది. మరో వైపు చూస్తే వైసీపీలోని ఈ స్తబ్దతను చూసి ప్రత్యర్ధి అయిన కూటమి పార్టీలు వారిని ఆకట్టుకుంటున్నాయి. నాలుగేళ్ళకు పైగా అధికారం చేతిలో ఉండడంతో వారిని తమ వైపు తిప్పుకుంటున్నాయి. ఈ తరహా వలసలకు అడ్డుకట్ట వేయాలంటే జగన్ జనంలోకి రావాలని అంటున్నారు. తాను ఎంచుకున్న ముహూర్తం నాడే వస్తామని ఆయన అనుకుంటే కనుక అప్పటికి పార్టీలో ఎంతమంది మిగులుతారు అన్నది కూడా చర్చగానే ఉంటుందని అంటున్నారు. ఏది ఏమైనా ఒక్కసారి వెనక్కి వెళ్ళి చూస్తే 2919లో ఓటమి చెందగానే టీడీపీ అధినేత చంద్రబాబు జనంలోకి వెళ్ళారు. అలా పార్టీని నిలబెట్టుకున్నారు. అదే తీరున వైసీపీ కూడా ప్రజల వద్దకే వెళ్ళాలి అని అంటున్నారు. జగన్ ఒక్కసారి ప్రజలలోకి వస్తే మొత్తం సీన్ మారుతుందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ అది జరగడమే ఆలస్యం అవుతోంది. ఇంతలో ఎవరికి వారు సర్దుకుంటున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు వైసీపీ హైకమాండ్ తగిన యాక్షన్ ప్లాన్ తో ముందుకు రావాలని అంతా కోరుతున్నారు.

## ఒంటిమిట్టలో మంత్రుల బృందం పర్యటన

**కడప: పెన్ పవర్:** ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సందర్శించింది. ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం కోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 11న సీఎం చంద్రబాబు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో సోమవారం ఆలయం వద్ద ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించింది. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పలువురు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్సీయూ భూములు

## ప్రభుత్వ తీరును తప్పు పట్టిన ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్: పెన్ పవర్:** కంచె గచ్చిబౌలి భూమి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు బాగాలేదని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. గతంలో కాం గ్రెస్ ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రేవేట్ వ్యక్తులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్టూడెంట్స్ అసోసియేషన్ , అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ , ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 400 ఎకరాల భూమి వేలం అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉండే యూనివర్సిటీని బుల్డోజర్లతో యుద్ధవాతావరణం నెలకొల్పారన్నారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని... కానీ జీవవైవిధ్యాన్ని నాశనం చేసేలా ప్రకృతిని ధ్వంసం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్ లను పరిగణలోకి తీసుకుని , ఆ భూమిని యూనివర్సిటీ కు అప్పగించాలని ఆర్ కృష్ణయ్య కోరారు.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో లో దారుణం జరిగింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్య షబానా పర్వీన్ ను బండరాయి తో మోది హత్యకు భర్త బస్రత్ ప్రయత్నించాడు. కొండాపూర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి వద్ద ఘటన జరిగింది. దాడి అనంతరం భార్యను నడిరోడ్డు పై వదిలేసి భర్త పరారయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గర్భవతిగా ఉన్న భార్యను . తీవ్ర గాయాలతో చావు బ్రతుకుల మధ్య నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. దంపతులు పొందుతున్న హాఫీజ్ పెట్ లో నివాసం ఉంటున్నారు.

# పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు

**విజయవాడ: పెన్ పవర్:** ఏపీ పేరుకు రైజింగ్ స్టేట్..కానీ వైద్య సేవలకు దిక్కులేదు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా, వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే, ఆరోగ్యశ్రీ పై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతుందని అన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే, ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారింది. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యింది. వైద్య సేవలను విస్తృత పరుస్తామని.. వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు గారు.. ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయండని అన్నారు. ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత మీదే అని తెలుసుకోండి. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవండి. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా, అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోండి. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## 75 మ్యాచ్‌లకు ఒకసారి ఆడతాడు.. స్టార్ ఆటగాడిని హేలీ తోకచుక్కతో పోల్చిన సంజయ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు గ్లెన్ మ్యాక్స్ వెల్ ఐపీఎల్ లో తన పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గత సీజన్ లో ఒక్క మెరుపు ఇన్నింగ్స్ కూడా లేకపోగా ప్రతి ఇన్నింగ్స్ లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పంజాబ్ అతన్ని నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. ఆడిన తొలి బంతికే సాయి కిషోర్ ఫ్యాన్స్ రివర్స్ స్వీప్ ఆడి ఎల్బీడబ్ల్యూ రూపంలో వికెట్ సమర్పించుకున్నాడు. రెండో మ్యాచ్ లో బ్యాటింగ్ ఆడే అవకాశం రాకపోగా మూడో మ్యాచ్ లో ఒక సిక్స్, మూడు ఫోర్లతో పర్వాలేదనిపించాడు.

ఐపీఎల్ లో మ్యాక్స్ వెల్ తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించక చాలా కాలమే అయింది. స్టార్ ఆటగాడిగా ప్రతి మ్యాచ్ లో ప్లేయింగ్ 11 లో చోటు కల్పించినా తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నాడు. ఈ ఆసీస్ స్టార్ ఆటగాడి ప్రదర్శనను కామెంటేటర్, భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ దారుణంగా విమర్శించాడు. ప్రస్తుతం జరుగుతున్నా ఐపీఎల్ లో మ్యాక్స్ వెల్ ఇంకా తన ఆటను నిరూపించుకోలేదని చెప్పిన మంజ్రేకర్ అతని బ్యాటింగ్ ను 75 సంవత్సరాలకు ఒకసారి కనిపించే 'హాలీస్ కామెట్'తో పోల్చాడు.

"హేలీ తోకచుక్క సూర్యుని చుట్టూ తిరుగుతుంది. ప్రతి 75 సంవత్సరాలకు ఒకసారి భూమి నుండి కనిపిస్తుంది. అదేవిధంగా గ్లెన్ మ్యాక్స్ వెల్ 75 మ్యాచ్ ల్లో ఒక మంచి ఇన్నింగ్స్ మాత్రమే ఆడతాడు. హేలీ తోక చుక్క చివరిసారిగా 1986లో కనిపించింది. ఇది మళ్ళీ 2061లో కనిపిస్తుంది. బ్యాటింగ్‌లో మ్యాక్స్ వెల్ విషయంలో కూడా ఇదే పరిస్థితి. మ్యాక్స్ వెల్ క్రికెట్ లో హేలీ తోకచుక్క" అని మంజ్రేకర్ జియోహాట్‌స్టార్‌లో అన్నారు. పక్కనే ఉన్న నవజ్యోత్ సింగ్ సిద్ధూ.. మంజ్రేకర్‌తో విభేదించాడు. మాక్స్‌వెల్ ప్రతి 25 మ్యాచ్ లలో ఒకసారి రాణిస్తాడని చెప్పుకొచ్చాడు.

మ్యాక్స్ వెల్ ఇదే ప్రదర్శన కొనసాగితే అతను తుది జట్టులో చోటు సంపాదించుకోవడం కూడా కష్టంగా కనిపిస్తుంది. ఐపీఎల్ 2024 సీజన్ లో బెంగళూరు తరపున అట్టర్ ఫ్లాప్ షో చేశాడు. మొత్తం 9 ఇన్నింగ్స్ ల్లో 52 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. వీటిలో నాలుగు డకౌట్స్ ఉన్నాయి. స్టార్ ప్లేయర్ అని వరుస అవకాశాలు ఇస్తుంటే ఒక్క మ్యాచ్ లో కూడా ప్రభావం చూపించలేకపోయాడు. బ్యాటింగ్ ఇలా వచ్చి అలా వెళ్ళాడు. పట్టుమని పది బంతులు ఆడకుండా కనీసం రెండంకెల స్కోర్ చేయకుండానే పెవిలియన్ కు చేరుతున్నాడు. రూ. 11 కోట్ల భారీ ధరకు దక్కించుకున్న ఆర్సీబీ నిరాశ తప్పలేదు.

## చాలా రోజులు ఆ బాధ నుంచి బయటకు రాలేకపోయాను: మహమ్మద్ సిరాజ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ అదరగొడుతున్నాడు. ప్రతి మ్యాచ్ లో వికెట్లు తీస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న ఈ హైదరాబాదీ పేసర్.. నాలుగు మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల లిస్ట్ లో రెండో స్థానంలో ఉన్నాడు. గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ తరపున అట్టర్ ఫ్లాప్ అయిన సిరాజ్.. ఈ సీజన్ లో మాత్రం దుమ్మురేపుతున్నాడు. ఆదివారం (ఏప్రిల్ 6) గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో నాలుగు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. సొంతగడ్డపై రైజర్స్ ఆటను ఆస్వాదించాలని ఆశించిన ఫ్యాన్స్‌ను మహ్మద్ సిరాజ్ (4/17) నిరాశకు గురి చేశాడు. గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతున్న సిరాజ్ లీగ్‌లో కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో విజృంభించిన వేళ రైజర్స్ హిట్టర్లంతా మరోసారి ఫ్లాపయ్యారు. సిరాజ్ విజృంభణతో ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత సిరాజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో తనను తప్పించడంపై పరోక్షంగా అసంతృప్తి వ్యాఖ్యలు చేశాడు. సిరాజ్ మాట్లాడుతూ.. " ఛాంపియన్స్ ట్రోఫీలో చోటు దక్కనందుకు నేను జీర్ణించుకోలేకపోయాను. కానీ ఆ తర్వాత నా బౌలింగ్, ఫిట్ నెస్ పై దృష్టి పెట్టాను. నా బలహీనతలను తెలుసుకొని నెట్స్ లో తీవ్రంగా శ్రమించాను. నేను ఇప్పుడు నా బౌలింగ్ ను ఆస్వాదిస్తున్నాను. భారత జట్టుకు ఎంపిక కాకపోయినా.. ఐపీఎల్ లో రాణించేందుకు సిద్ధంగా ఉన్నాను. ఆర్సీబీ జట్టు తరపున 7 ఏళ్ళు ఆడాను. ఆ జట్టుకు ప్రత్యర్థిగా ఆడడం ఎమోషనల్ కు గురి చేసింది. హైదరాబాద్ లో ఆడడం ఎల్లప్పుడూ ప్రత్యేకమే". అని సిరాజ్ అన్నాడు.

ఫిబ్రవరి నెలలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో సిరాజ్ స్థానం దక్కించుకోవడంలో విఫలమయ్యాడు. భారత సెలక్టర్లు ప్రకటించిన 15 మంది స్క్వాడ్ లో సిరాజ్ పై వేటు పడింది. ఖచ్చితంగా ప్లేయింగ్ 11 లో ఉంటాడన్న సిరాజ్ కనీసం స్క్వాడ్ లో కూడా ఎంపిక చేయలేదు. సిరాజ్ ను పక్కన పెట్టడానికి కారణం లేకపోలేదు. భారత జట్టులో గత ఏడాది కాలంగా వరుస అవకాశాలు దక్కించుకున్నప్పటికీ తన అత్యున్నత ప్రదర్శన ఇవ్వలేకపోవడమే ఇందుకు కారణం అని తెలుస్తుంది. అనుభవం దృష్ట్యా సిరాజ్ ను ఎంపిక చేయాల్సిందని చాలా మంది తమ అభిప్రాయాన్ని తెలిపారు.

## ఇషాంత్‌కు దెబ్బ మీద దెబ్బ.. గుజరాత్ పేసర్‌కు భారీ జరిమానా విధించిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18లో భాగంగా ఆదివారం (ఏప్రిల్ 6) సన్ రైజర్స్ హైదరాబాద్?తో జరిగిన మ్యాచులో ధారాళంగా పరుగులు సమర్పించుకున్న జీటీ పేసర్ ఇషాంత్ శర్మకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఈ మ్యాచులో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినం దుకు ఇషాంత్ శర్మకు మ్యాచ్ ఫీజులో రూ.25 లక్షల జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. ఫైన్‌తో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మరో రెండు డీమెరిట్ పాయింట్లు వస్తే ఇషాంత్ శర్మపై ఒక మ్యాచ్ నిషేధం పడే అశకాశం ఉంది. ఇషాంత్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడని బీసీసీఐ స్పష్టం చేసింది. దుస్తుల్ని కానీ, గ్రౌండ్ ఈక్విప్మెంట్ పట్ల కానీ అమర్యాదరకంగా ప్రవర్తిస్తే ఐపీఎల్ ప్రవర్తనా నియామావళిలోని 2.2 ప్రకారం లెవల్ 1 కింద ఫైన్ విధిస్తారు. లెవల్ 1 నేరాన్ని ఇషాంత్ శర్మ అంగీకరించడంతో.. మ్యాచ్ రెఫరీ నిర్ణయం ప్రకారం జరిమానా విధించినట్లు బీసీసీఐ ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్?లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచులో గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అతిథ్య ఎస్ఆర్?హెచ్?ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. అయితే.. గుజరాత్ మ్యాచ్ గెలిసినప్పటికీ జీటీ సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ చెత్త ప్రదర్శన చేశాడు. నాలుగు ఓవర్లు వేసిన ఇషాంత్ ఒక్క వికెట్ తీయకుండా 53 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ మ్యాచులో ఎస్ఆర్?హెచ్ మొత్తం 152 పరుగులు చేస్తే.. ఇందులో ఒక్క ఇషాంత్ శర్మనే 53 పరుగులు ఇవ్వడం గమనార్హం. తన బౌలింగ్?ను ఎస్ఆర్?హెచ్ చితకబాదటంతో ఇషాంత్ తీవ్ర అసహనానికి గురై గ్రౌండ్లో నిబంధనలు ఉల్లంఘించాడు. అప్పటికే పరుగులు ఎక్కువ ఇచ్చానని బాధలో ఉన్నా ఇషాంత్?కు.. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించడంతో బీసీసీఐ ఫైన్ వేసి మరో షాక్ ఇచ్చింది.



అనిఖా సురేంద్రన్ గ్రేస్ మరియు గాంభీర్యంతో వర్ధమాన తార

## అఖిల్ కోసం ఈ టైటిల్ సరైనదేనా?



ఏదైనా సినిమాకి టైటిల్ అత్యంత కీలకమైనది. టైటిల్ సగం జనాల్ని థియేటర్లకు లాగుతుంది. అది ఒక్కటీ కనెక్టయితే సగం సక్సెసైనట్టే. కానీ కొన్నిసార్లు టైటిల్ అనుకున్న విధంగా కుదరకపోతే దర్శకనిర్మాతలు మల్లగుల్లాలు పడాల్సి ఉంటుంది. అఖిల్ తదుపరి సినిమా టైటిల్ విషయంలో అలాంటి చిక్కులేవీ లేవు. దర్శకనిర్మాతలు చాలా పకడ్బందీగా ఎంపిక చేసారని తెలుస్తోంది. అక్కినేని అఖిల్ నటిస్తున్న తదుపరి చిత్రానికి - లెనిన్- అనే టైటిల్ వినిపిస్తోంది. అయితే దీనిని చిత్రబృందం ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. అంతేకాదు.. అఖిల్ సినిమాలో టైటిల్ సాంగ్ ని కూడా చిత్రబృందం తెరకెక్కించనుందని తెలుస్తోంది. ఈ పాట చిత్రీకరణ కోసం హైదరాబాద్ లో సెట్స్ కూడా వేస్తున్నారు. అంటే ఇప్పటికే టైటిల్ ఫిక్సయి ఉంది. దానిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది. అఖిల్ ఈ పాటలో సరికొత్త మాస్ స్టెప్పులతో అదరగొడతాడని, మునుపెన్నడూ చూడని కొత్త యాంగిల్ అతడిలో కనిపిస్తుందని చెబుతున్నారు. అక్కినేని అఖిల్ నటించిన సినిమాల టైటిల్స్ ని పరిశీలిస్తే... అఖిల్, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ .. ఇవన్నీ క్లాసీ టైటిల్స్. తదుపరి - లెనిన్ - ని నిర్మాతలు అధికారికంగా ఫిక్సయితే ఇది కూడా ఇదే జాబితాలో చేరే అవకాశం ఉంది. నిజానికి లెనిన్ అనేది పవర్ ఫుల్ టైటిల్. చరిత్రలో - లెనిన్- అనే పేరుకు చాలా గొప్ప ప్రధాన్యత ఉంది. లెనిన్ అంటే కమ్యూనిజం, మార్క్సిజానికి సింబాలిక్. అందువల్ల ఈ టైటిల్ ఎంపిక ఆసక్తి రేకెత్తించేదే. కానీ అది కథకు లింకప్ అయి ఉండాలి.

ఈ చిత్రానికి మురళీ కిషోర్ అబ్బూరి (నందు) దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం యాక్షన్ షెడ్యూల్ శరవేగంగా పూర్తవుతోంది. అఖిల్ పై ఈ సీన్స్ తెరకెక్కిస్తున్నారని సమాచారం. అలాగే అఖిల్ పాత్ర గురించి అందిన లీకుల ప్రకారం.. అతడు చిత్తూరు యాసలో మాట్లాడతారని తెలిసింది. సీమ యాసతో పాటు, తిరుపతి లోకల్ కుర్రాడిలా అతడు మాట్లాడతాడట. శ్రీలీల ఇందులో కథానాయికగా నటించనుందని తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా దసరా బరిలో ఈ సినిమాని రిలీజ్ చేస్తారని కూడా టాక్ వినిపిస్తోంది.



సాక్షి మాలిక్ స్టైల్ మరియు గాంభీర్యం యొక్క పరిపూర్ణ సమ్మేళనం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com